


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 217 | కర్నూలు | శుక్రవారం సెప్టెంబర్ 05 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# జిఎస్టీ స్లాబ్‌ల తగ్గింపు

## సంస్కరణలను స్వాగతించిన బాబు, పవన్



అమరావతి,సెప్టెంబరు 4 (శ్రీచక్ర) : జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. జీఎస్టీ స్లాబ్ లను మారుస్తూ తీసుకువచ్చిన సంస్కరణల్ని స్వాగతిస్తున్నట్టు- తెలిపారు. ఫలితంగా నిత్యావసరాలు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయని వెల్లడించారు. ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. సమాజంలోని వేర్వేరు వర్గాలకు, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకూ ప్రయోజనం కలుగుతుందని చెప్పుకొచ్చారు. జీఎస్టీ స్లాబ్స్ తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి అభినందనలు తెలియచేస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.జీఎస్టీ కౌన్సిల్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సవరణలపై ఇచ్చిన హామీని నెరవేర్చిందని ఉద్ఘాటించారు. ఇప్పుడు జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా తదుపరి తరం సంస్కరణలను ముందుకు తీసుకువచ్చిందని తెలిపారు పవన్ కల్యాణ్. పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల ఆరోగ్య సంరక్షణకు ఇది గణనీయమైన ఉపశమనమని చెప్పుకొచ్చారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడం వల్ల ప్రజలకు భారం లేకుండా ఉంటు-ందని వెల్లడించారు. పేదల భవిష్యత్తును మరింత వృద్ధి చేయడాన్ని తాను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు పవన్ కల్యాణ్.

# ఎపిలో యూనివర్సల్ హెల్త్ స్కీమ్

**ఒక్కో కుటుంబానికి 25లక్షల ఉచిత బీమా**

**రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య భరోసా**

**ఆయుష్మాన్ భారత్ -ఎన్టీఆర్ వైద్య సేవాపథకం ద్వారా అమలు**

**2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు**

**పిపిపి విధానంలో కొత్తగా పది వైద్య కళాశాలల ఏర్పాటు**

**ఎపిఒ కేబినేట్ కీలక నిర్ణయాలు**

అమరావతి,సెప్టెంబరు4(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆమోదముద్ర వేసింది. ఆయుష్మాన్ భారత్ - ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద ఈ పాలసీని అమలు చేయనున్నారు. ఈ విధానం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స అందిస్తారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టనుంది. . రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు. మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు- చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.



# సుగాలి ప్రీతి కేసు సిబిఐకి అప్పగింత

## కేబినేట్‌లో వెల్లడించిన సిఎం చంద్రబాబు




అమరావతి,సెప్టెంబరు4(శ్రీచక్ర) : సుగాలి ప్రీతి కేసును సీబీఐకి అప్పగించామని కేబినేట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు తెలిపారు. సుగాలి ప్రీతి కుటుంబానికి అండగా ఉన్నందుకు తనను టార్గెట్ చేస్తున్నారన్నారు డిప్యూడీ సీఎం పవన్ కళ్యాణ్. స్వార్థ రాజకీయాల కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని పవన్ అన్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. యూరియాపై జరుగుతున్న దుష్ప్రచారంపైనా కేబినెట్‌లో మంత్రులతో చర్చించారు సీఎం చంద్రబాబు నాయుడు .

# 22 నుంచి అమల్లోకి కొత్త జీఎస్టీ

ముంబై, సెప్టెంబర్ 4,(శ్రీచక్ర) ఊహించినట్టుగానే గేమ్‌ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్య-మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది. కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది కేంద్రం. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్‌పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్-హెల్త్-టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్-లైఫ్ ఇన్సూరెన్స్‌లపై పూర్తిగా ఊూని ఎత్తేసింది కేంద్రం. అలాగే, స్టూడెంట్స్‌కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్‌నర్స్, ఎరైజర్స్, నోట్‌బుక్స్‌పై ఊూని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం ఊూ ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న ఊూని 5శాతానికి తగ్గించింది. ఇందులో హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, సబ్బులు, టూత్‌బ్రెష్‌లు, షేవింగ్ క్రీమ్.. బటర్, నెయ్యి, చీజ్, డెయిరీ ప్రొడక్ట్స్, ప్రీప్యాక్డ్ నమ్‌కీన్స్, కాఫీ-టీ ఉత్పత్తులు.. ప్యాకేజ్డ్ చపాతీ, రోటి, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్.. సీ-ఫుడ్.. ఐస్‌క్రీమ్స్, ఫ్రోజెన్ ఫుడ్స్.. ఫ్రూట్ డ్రింక్స్, బేవరేజెస్.. బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్స్, పన్నీర్-చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్.. చిన్నపిల్లలకు వాడే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్.. దయాగ్నోసిస్ పరికాలు, కళ్లద్దాలు.. ట్రాక్టర్ విడిభాగాలు.. సైకిల్స్.. బయో పెస్టిసైడ్స్, బిందుసేద్యం పరికరాలు ఉన్నాయి.ఆ తర్వాత 18శాతం స్లాబ్.. ఇందులో సిమెంట్, టూవీలర్స్ అండ్ త్రీవీలర్స్, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ వాహనాలు, ఏసీలు, టీవీలు, క్లీనింగ్ ఉత్పత్తులు, మానిటర్స్ అండ్ ప్రొజెక్టర్స్ ఇందులో ఉన్నాయి. గతంలో వీటన్నింటిపై 28శాతం ఊూ ఉండగా.. దాన్నిప్పుడు 18శాతానికి తగ్గించారు.

# పంజాబ్ లో వరద బీభత్సం

## : 37 మంది మృతి



ఛండీగడ(శ్రీచక్ర): పంజాబ్‌లో వరద బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు కురవడంతో నదులు, కాలువలు ప్రమాదస్థాయిని దాటి ప్రవహించాయి. వరదలో కొట్టుకొనిపోయి ఇప్పటివరకు 37 మంది మృతి చెందారు. పంజాబ్ పలు గ్రామాలు నీళ్లలో మునిగిపోయాయి. రహదారులన్నీ జలమయంగా మారాయి. పశువులు వరదలలో కొట్టుకొనిపోయి వందల సంఖ్యలో చనిపోయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది. పంజాబ్‌లో 37 ఏళ్ల తర్వాత భారీ వర్షపాతం నమోదైంది. 23 జిల్లాల్లో 1.75 లక్షల హెక్టార్ల పంట నష్టం జరిగింది. పంజాబ్ ప్రభుత్వం రూ.71 కోట్ల తక్షణ సాయం ప్రకటించింది. ఈ నెల 7 వరకు పంజాబ్‌లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. కేంద్రం నుంచి తక్షణమే సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది.

# డిఎస్సీలో 16వేలకు పైగా పోస్టుల భర్తీ

**మంత్రులకు అల్పాహార విందులో లోకేశ్**

**జిల్లాలో వైకాపా విమర్శలను తిప్పికొట్టాలని పిలుపు**



అమరావతి,సెప్టెంబర్4(శ్రీచక్ర) : డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని లోకేశ్ విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని అల్పాహార విందు సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏపీ కేబినెట్ సమావేశానికి ముందు మంత్రులకు మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు. గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజక వర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశర చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను దీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటు-న్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీ-లో రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు- సమాచారం.ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు.

# నక్సల్స్ వ్యవస్థ నిర్మూలించే వరకూ విశ్రమించం: అమిత్ షా

ఛత్తీస్‌గఢ్: దేశంలో నక్సల్స్ వ్యవస్థను నిర్మూలించే వరకూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విశ్రమించదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నక్సల్స్ లొంగిపోతే మంచిదని, లేదంటే వాళ్లని పట్టుకునే లేదా నిర్మూలించే వరకూ ఆగబోమని అమిత్ షా తేల్చి చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లోని కర్రెగుట్ట కొండపై 'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్'ను విజయవంతంగా నిర్వహించినందుకు భద్రతా బలగాలను అమిత్ షా అభినందించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , కోబ్రా బెటాలియన్ల సిబ్బందిని ఆయన సత్కరించారు. భారతదేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు.'ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్' సమయంలో జవాన్లు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమం నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా గుర్తుండిపోతుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. అడుగడుగునా వేడి, విపరీత వాతావరణ, భౌగోళిక పరిస్థితుల్ని ఎదుర్కొని భద్రతా దళాలు ధైర్యంతో ఆపరేషన్ నిర్వహించి ఒక ప్రధాన నక్సల్ బేస్ క్యాంప్‌ను విజయవంతంగా ధ్వంసం చేశాయని అమిత్ షా కొనియాడారు. కర్రెగుట్ట కొండపై స్థాపించబడిన లెఫ్ట్ వింగ్ తీవ్రవాదుల మెటీరియల్ డంప్, సరఫరా చైన్ ను ఛత్తీస్‌గఢ్ పోలీసులు, అఖీఖఈ, ఆఖీఉ, అనీఃఖీం సిబ్బంది ధైర్యంగా ధ్వంసం చేశారని చెప్పారు.పాఠశాలలు, ఆసుపత్రులను మూయించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకోవడం ద్వారా దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో నక్సల్స్ తీవ్ర నష్టం కలిగించారని కేంద్ర హోం మంత్రి అన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కొనసాగింపు కారణంగా, పశుపతినాథ్ నుంచి తిరుపతి వరకూ విస్తరించి ఉన్న 6.5 కోట్ల మంది ప్రజల జీవితాల్లో 'కొత్త సూర్యోదయం' వచ్చిందని ఆయన పేర్కొన్నారు. నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో తీవ్రంగా గాయపడిన భద్రతా సిబ్బందికి పూర్తి స్థాయిలో అండగా ఉంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ కూడా ఈ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సంపాదకీయం

## కుటుంబ రాజకీయాలకు బలేనా

రాజకీయం.. దాని పేరే రాజకీయం. ఎన్నో యుగాలుగా ఈ రాజకీయం రాజ్యమేలుతూ వస్తోంది. ఆధిపత్యం కోసం.. అధికారం కోసం నడిచే సమరమే రాజకీయం. ప్రజలకు సేవ చేయాలనుకునేవారు రాజకీయాల్లోకి వస్తారు. కానీ ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. మనుషులను, వ్యవస్థలను, చివరకు కుటుంబాలను అడ్డగోలుగా చీల్చేస్తుంది రాజకీయం. అలనాటి గాంధీ కుటుంబం నుంచి.. తాజాగా నేటి కేసీఆర్ కుటుంబం వరకు రాజకీయ చీలికలు కొనసాగుతూనే ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్ కావడంతో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. తెలుగు నాట నందమూరి తారక రామారావు, చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబాల్లో సైతం చీలిక వచ్చిన విషయాన్ని ఎక్కువ మంది ప్రస్తావిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థి చంద్రబాబు. ఆపై కాంగ్రెస్ పార్టీ అంటే విపరీతమైన ద్వేషం. బిజెపి విషయంలో సరైన స్టాండ్ లేదు. తమ సొంత రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారన్న విమర్శ అటు కెసిఆర్, ఇటు జగన్మోహన్ రెడ్డి లపై ఉంది. ముందుగా కేసిఆర్ అధికారానికి దూరమయ్యారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వంతు వచ్చింది. రాజకీయంగా ఇద్దరి పరిస్థితి గడ్డు స్థితిలో ఉంది. పైగా సమీప బంధువులు, కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలా సొంత కుటుంబ సభ్యులే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారు. అయితే తాజాగా తెలంగాణలో సొంత కుటుంబ సభ్యులపై విమర్శలు చేశారు కేసీఆర్ కుమార్తె కవిత. అయితే ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత కొనసాగుతోంది.తెలంగాణలో కెసిఆర్ కుమార్తె సొంత పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమె అదే పార్టీకి చెందిన తమ సమీప బంధువు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఆమె పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె సైతం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే గత కొంతకాలంగా ఆమె సొంత కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. అయితే హరీష్ రావు తో పాటు సంతోష్ రావులపై విమర్శలు చేయడంతో ఆమె అసలు అజెండా బయటపడింది. వారిద్దరి కారణంగానే ఆమె గత కొద్ది రోజులుగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఏపీలో సైతం హరీష్ రావు మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవినాష్ రెడ్డి రూపంలో ప్రతి బంధకం ఏర్పడింది. తెలంగాణలో కెసిఆర్ ను అడ్డం పెట్టుకొని హరీష్ రావు భారీ అవినీతికి తెర తీసారని కవిత చెబుతున్నారు. అదే మాదిరిగా ఏపీలో సైతం అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని హత్య రాజకీయాలకు పాల్పడ్డారని షర్మిల ఆరోపిస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడని.. ఆయనను జగన్మోహన్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని 1995లో ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. చంద్రబాబు చేతిలోకి తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే ఎన్టీఆర్ మరణానంతరం నందమూరి హరికృష్ణ టిడిపి నుంచి సస్పెండ్ అయ్యారు. ఏకంగా హరికృష్ణ చంద్రబాబు నాయకత్వాన్ని సవాల్ చేశారు. దీంతో ఆయనపై బహిష్కరణ వేటు పడింది. అటు తరువాత అన్న తెలుగుదేశం పార్టీని స్థాపించారు హరికృష్ణ. కానీ అనుకున్నంతగా సక్సెస్ కాలేకపోయారు. దీంతో తన పార్టీని తెలుగుదేశం పార్టీలో విలీనం చేయవలసి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీలో అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అండదండగా నిలిచారు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదు. దీంతో ఆమె పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ అధ్యక్షురాలుగా మారారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి పైనే కాలు దువ్వుతున్నారు.తెలంగాణ తెచ్చిన నేతగా గుర్తింపు పొందారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణకు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి అధికారంలోకి వచ్చారు. కానీ 2023 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పటినుంచి ఆ పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇప్పుడు పార్టీ లైన్ దాటిన ఆయన కుమార్తె కవిత సస్పెన్షన్కు గురయ్యారు. కెసిఆర్ కుమార్తెగా, ఉద్యమ నాయకురాలిగా పార్టీలోకి వచ్చారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్ప దంగా మారుతున్నాయి. తాజాగా హరీష్ రావు, సంతోష్ రావులపై కవిత చేసిన కామెంట్స్ దుమారానికి కారణం అయ్యాయి. దీంతో కెసిఆర్ ఆదేశాల మేరకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాజకీయాలను ప్రభావితం చేసిన నేతల కుటుంబాల్లో. విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి

# మంత్రి సుభాష్ తండ్రి వాటర్ ట్యాంక్ మరమ్మతులు పనులు శ్రీకారం

## సత్యం చేతులు మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





కాజులూరు, సెప్టెంబర్ 4( శ్రీచక్ర) కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో రూ.5 లక్షల రూపాయలతో రక్షిత మంచినీరు పథకం (వాటర్ ట్యాంక్) మరమ్మత్తు పనులను రాష్ట్రకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఆర్యవటం గ్రామంలో ప్రస్తుతం త్రాగునీరు సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు చేసే నిమిత్తము మండల పరిషత్ నిధులు నుంచి రూ.5 లక్షలు కేటాయించారు. గురువారం సాయంత్రం కాజులూరు మండల ప్రజాపరిషత్అధికారిజె.రాంబాబు,వీఆర్వో,కూటమిపార్టీ నాయకులు కోట తాతబ్బాయి, పెంకె అప్పారావు, చందాల ఆదినారాయణ, కుడిపూడిదొరబాబు, హనుమంతు చౌదరి, చుండ్రు వీర్రాజు చౌదరి తదితరుల సమక్షంలో వాసంశెట్టి సత్యం మరమ్మత్తు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన విశాఖ సెజ్ జోనల్ డీసీ




శ్రీసిటీ, సెప్టెంబర్ 04(శ్రీసిటి)విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ (వి సెజ్)జోనల్ డెవలప్మెంట్ కమిషనర్ ముప్పళ్ల శ్రీనివాస్ గురువారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు,వేగవంతమైన పారిశ్రామిక ప్రగతి గురించి వివరించారు.చర్చల సందర్భంగా, బలమైన జాతీయ అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలతో సెజ్,డీటీజెడ్ కార్యకలాపాలు,భారీ టర్నోవర్, ఎగుమతుతో ప్రధాన ఆర్థిక ఇంజిన్గా శ్రీసిటీ స్థిరమైన పురోగతిని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హైలైట్ చేశారు.ఎగుమతులను ప్రోత్సహించాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా, శ్రీసిటీలో ప్రత్యేక ఎగుమతుల సహాయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. "విధానాలు,వాటి ఆచరణ మధ్య వారధిగా ఈ సహాయక కేంద్రం పనిచేస్తుంది.శ్రీసిటీ పరిశ్రమలు ప్రపంచ మార్కెట్లో మరింత సమర్థవంతంగా పోటీ పడటానికి వీలు కల్పిస్తుంది. సింగిల్-విండో సదుపాయంగా ఎగుమతిదారులకు రియల్-టైమ్ విధాన నవీకరణలు,సహకారం, పరిశ్రమ-నిర్దిష్ట సవాళ్లకు ఆచరణాత్మక పరిష్కారాలను అందిస్తుంది" అని డాక్టర్ సన్నారెడ్డి పేర్కొన్నారు.అలాగే సెజ్ విధి విధానాలు,శ్రీసిటీ సెజ్ లో ఇంక్యుబేషన్ సెంటర్ డీ-నోటిఫికేషన్ ప్రక్రియ గురించి, ఇతర కొన్ని నిర్దిష్ట అంశాలపై సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో విశాఖ సెజ్ ఏడీసీ ప్రసన్న కుమార్, ఎస్ ఓ కిషోర్ కుమార్, శ్రీసిటీ సెజ్ ఏడీసీ రామ్మోహన్ చౌదరి తదితరులు కూడా పాల్గొన్నారు.పర్యటనలో భాగంగా శ్రీనివాస్ శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్స్టామ్,ఎన్ జి సి ట్రాన్స్మిషన్, వెర్మేరియన్ పరిశ్రమలను సందర్శించారు. శ్రీసిటీ అద్భుతమైన మౌళిక సదుపాయాలు,వ్యాపార అనుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, శ్రీసిటీ యాజమాన్యం చొరవను ప్రశంసించారు.

# ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి,సెప్టెంబర్ 4(శ్రీచక్ర): ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.గురవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ తోడ్పాటుకు నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) కింద కొత్త గ్రామాల ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు 291 గ్రామం సంఘాలలో ప్రకృతి వ్యవసాయం జరుగుతుండగా ఎన్ ఎఫ్ ఎన్ ఎం క్రింద 726 పంచాయితీలను ఎంపిక చేసామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పాత గ్రామాలను మరియు కొత్త గ్రామాలను కలుపుతూ 300 క్లస్టర్స్ గా ఎంపిక అయిందన్నారు. ఈ పంచాయతీలలో ఒక పంచాయితీకి 125 మంది రైతులు 50 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు పిఎండిఎస్, ఏటీఎం,ఏ మోడల్స్ పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశు సంవర్ధక శాఖలో భాగంగా నవధాన్యాల సాగు (పిఎండిఎస్) వేయడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడి ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ నవధాన్యాలను కట్ చేసి పశువులకు పశుగ్రాసంగా ఉపయోగించడం వల్ల పశువులలో రోగ నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరిగి పాలల్లో వెన్న శాతం కూడా పెరుగుతుందని రైతులు కలెక్టర్ కి వివరించడం జరిగింది. ఉద్యాన శాఖలో భాగంగా మోడల్ ఏ గ్రేడ్ మోడల్ లో అన్ని రకాల పండ్ల మొక్కలను వేసుకోవడం వల్ల కూడా రైతుకు అదనంగా ఆదాయం వచ్చిందని రైతులు వివరించారు.నవధాన్యాలు (పిఎండిఎస్) సాగు చేయడం వల్ల భూమికి రసాయనిక ఎరువులు వాడకం తగ్గిందని రైతులు కలెక్టర్ కి తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేయడం వల్ల రైతుకు ఖర్చు తగ్గిందని రైతులు తెలియజేయడం జరిగింది.డ్వాక్రా మహిళా సంఘాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పిఎండిఎస్ (మిశ్రమ పంట విధానం)ఏటీఎం మోడల్స్, ఇన్పుట్స్ కి కావాల్సినటువంటి ఆర్థిక సహాయాన్ని లోన్స్ రూపంలో రైతులకు అందించాలని సూచించారు.జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించే విధంగా అందరూ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరధ రామి రెడ్డి,పశు సంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, పిడి ఏపీఎంఐపి సతీష్,ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం,రైతులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో సీటు సాధించిన గొల్లపాలెం వాసి సచిత్!




కాజులూరు, సెప్టెంబర్ 4( శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ రామరాజు తనయుడు డాక్టర్ దాకారపు సచిత్ ఎయిమ్స్ (జమ్ము )లో సీటు సాధించారు.ఈమేరకు సచిత్ తండ్రి రామరాజు విషయాన్ని తెలియజేశారు.రామచంపురం నియోజకవర్గంలో కాజులూరు,కే.గంగవరం మండలం , కోటిపల్లి, తదితర ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్ గా పనిచేసి రామారాజు దంగేరులో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్గా పనిచేస్తూ ఇటీవల పదవీవిరమణ చేసిన సాకారపు రామరాజు రెండవ కుమారుడు డాక్టర్ సాకారపు సచిత్ ఆన్ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పోస్టుగ్రాడ్యూట్లో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ విభాగం (పిడియాట్రిక్)లో సీటు సాధించారు. ఈయన ఎంబీబీఎస్ రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో పూర్తిచేసి పీజీ సీటు కోసం ఎయిమ్స్ నిర్వహించిన ఎంట్రన్స్ టెస్టో మంచి ర్యాంక్ సాధించడంతో ఆయనకు జమ్మూలో సీటు దక్కింది. ప్రస్తుతం కాజులూరు మండలం గొల్లపాలెంలో నివాసం ఉంటున్న రామరాజు కుటుంబ సభ్యులు ఆయన రెండవ కుమారుడు డాక్టర్ సచిత్ ఎయిమ్స్ లో సీటు సాధించిన సందర్భంగా కాజులూరు, కే.గంగవరం, రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో ప్రముఖులు, బంధుమిత్రులు ఈసందర్భంగా అభినందించారు.


# రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణ. అభినందనల వెల్లువ



రామచంద్రపురం, సెప్టెంబర్ 4 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా ఎన్నికైన పెంకే అన్నపూర్ణ కు పలువురు అభినందనలు తెలియజేశారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణ ను రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టీ సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఫారసు మేరకు తనను డైరెక్టర్ గా నిర్మించారని కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ అన్నపూర్ణకు సత్యంతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, పలువురు కూటమి పార్టీ నాయకులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

## ..కోసిగిలో టీడీపీ కార్యకర్తల పై వైసీపీ వర్గీయుల దాడిని ఖండించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు (శ్రీచక్ర):- కర్నూలు జిల్లా కోసిగిలో టిడిపి కార్యకర్తల పై వైసీపీ వర్గీయుల దాడిని ఎంపీ బస్తిపాటి నాగరాజు ఖండించారు... ఘటన పై పోలీస్అధికారుల తో మాట్లాడిన ఎంపీ , దాడికి పాల్ప డిన వారి పై కఠిన చర్యలు తీసుకో వాలని ఆదేశిం చారు... వాట్సాప్ స్టేట స్ లో తెలుగుదేశం పార్టీ నాయకు లవీడియోలు,ఫోటోలుపెట్టుకుంటు న్నారంటూ టీడీపీ కార్యకర్తలు నర్సిరెడ్డి, యంకన్న,నాగిరెడ్డిపై వైసీపీ వర్గీయలు వేట కొడవళ్ళతో దాడి చేయడం సిగ్గు చేటన్నారు... బాధితులకు పార్టీ అండగా ఉంటుందన్న ఎంపీ...



వైకాపా నాయకులు కార్యకర్తలు ఇప్పరికైనా టీడీపీ వర్గీయులపైదాడులను మానుకోవా లని,లేదాతీవ్ర పరిణామాలఎదురుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు...

# దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం సెప్టెంబర్ 4(శ్రీచక్ర): లోకకల్యాణంకోసం శ్రీశైల దేవస్థానం గురువారం నాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరిం చినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాద వల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమా విశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది.



## కర్నూలు లో కొనసాగుతున్న గణేష్ నిమజ్జనం శోభా యాత్రను పరిశీలించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




కర్నూలు, సెప్టెంబర్ 4(శ్రీచక్ర): పాతబస్తీలో నిమజ్జనం శోభా యాత్రను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం కాలినడకన పర్యటించి పరిశీలించారు. భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ గారు పలు సూచనలు చేశారు.గణేష్ నిమజ్జనం సజావుగా సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజోమూర్తి , ఎస్సైలు వేణుగోపాల రాజు, ఖాజావలి, స్పెషల్ పార్టీ పోలీసులు ఉన్నారు.

## రైతులకు మంత్రి అచ్చెన్నాయుడు క్షమాపణ చెప్పాలి

-వైసీపీ ప్రభుత్వం లో రైతులకు యూరియా సులభంగా దొరికేది

-కూటమి ప్రభుత్వం రైతులను అన్నివిధాలా దగ చేసింది

-టీడీపీ నాయకులు ఇళ్ళలో యూరియా ఎరువులు

-- వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి



మంత్రాలయం , సెప్టెంబర్ 4,(శ్రీచక్ర) : రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు వెంటనే క్షమాపణ చెప్పాలని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని భీమ నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం లో అన్నదాతకు తీరని అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. రైతులకు గత ప్రభుత్వం లో సులభంగా యూరియా దొరికేదన్నారు.టీడీపీ నాయకులు ఇళ్ళలో యూరియా ఎరువుల ఉన్నాయని, మండల వ్యవసాయ అధికారులతో చెప్పిస్తే అప్పుడు ప్రతి రైతుకు 2 బస్తాలు మాత్రమేయూరియా ఎరువుల అందిస్తున్నారన్నారు. రైతులకు అండగా నిలిచే ఆర్బీకే లను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. రైతులకు అవసరమైన యూరియా ను అందజేసి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. 9వ తేది జరిగే ఆదోని ఆర్డీఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి మంత్రాలయం నియోజకవర్గంలో రైతులు స్వచ్చంద తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వై. ప్రదీప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి , జిల్లా రైతు అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి ,జిల్లా రైతువిభాగం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి , పెద్దకడుబూర్ మండలాధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి , కౌతాళం మండలాధ్యక్షులు దేశాయి ప్రహ్లాద జోషి ,ఎమ్మెల్యే పీఏ వెంకటరామిరెడ్డి , కోసిగి మండలాధ్యక్షులు బెట్టెన్న గౌడ్ , మాలపల్లి గురురాజ్ రావు , నాలుగు మండలాల ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

శ్రీశైలం సెప్టెంబర్ 4(( శ్రీ చక్ర):లోకకల్యాణంకోసం శ్రీశైల దేవస్థానం గురువారం నాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను రూపొందించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, సెప్టెంబర్ 04 (శ్రీచక్ర): కర్నూలు ట్రిపుల్ ఐటీ డిఎం విద్యా సంస్థ ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థను వినియోగదారునికి సౌకర్యంగా ఉండేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో ట్రిపుల్ ఐటీ డిఎం ఆధ్వర్యంలో రూపొందుతున్న డ్రోన్ ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ కు సంబంధించిన ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు ట్రిపుల్ ఐటి డిఎం ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు.. ప్రదర్శనను పరిశీలించి, త్వరలోనే పూర్తిస్థాయిలో ఈ వ్యవస్థను రూపొందించాలని కలెక్టర్ ట్రిపుల్ ఐటీ డిఎం అధికారులను ఆదేశించారు..ఇన్ బిల్ట్ మైక్రోఫోన్, స్పీకర్ సౌకర్యం, తక్కువ శబ్దం కలిగిన ప్రొఫె ల్లర్లతో డ్రోన్ ను రూపొందించేలా ప్రయత్నం చేయాలని కలెక్టర్ సూచించారు..అలాగే, సాధ్యమైతే డ్రోన్ పరిమాణాన్ని మరింత సన్నగా సమర్ధవంతంగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని తక్షణ వైద్య సదుపాయం అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందన్నారు. ఘటనా స్థలంలోనూ, ఆసుపత్రికి వెళ్తున్న సమయంలోను రోగుల పరిస్థితిని వైద్యులు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేసి, వైద్య సేవలు అందించేందుకు ఈ వ్యవస్థ ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు..ఈ వ్యవస్థ వైద్యులు, ఆసుపత్రుల మధ్య రియల్ టైం కమ్యూనికేషన్ నెట్వర్క్ ఏర్పరుస్తుందన్నారు. అత్యవసర హెచ్చరికలు, గ్రీన్ ఛానల్ సమయంలో అంబులెన్స్ కు రూట్ క్లియర్ చేసేందుకు కూడా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థను రూపొందిస్తున్న ట్రిపుల్ ఐటీ డిఎం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ కె కృష్ణ నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా. రవికుమార్, రాయలసీమ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిఫా అంజుమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### సిరి సంపదలతో జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి ప్రజా ప్రతినిధులు, అధికారులు





కర్నూలు, సెప్టెంబరు 04 (శ్రీచక్ర): వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాంబొట్ల దేవాలయం లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు, నగర మేయర్ బి.వై.రామయ్య, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సాగనంపారు. అనంతరం రాంబొట్ల దేవాలయం వద్ద జరిగిన గణనాథుడి లడ్డు వేలం పాటలో లడ్డును 6 లక్షల 1 వేయి రూపాయలకు వరుసగా ఐదోవ సారి నంద్యాల పార్లమెంట్ సభ్యులు డా.బైరెడ్డి శబరి దక్కించుకున్నారు.

## రూ. 10,116 వేలకు లడ్డు వేలంలో దక్కించుకున్న శ్రీచక్ర మీడియా సంస్థ ఎండి డా.కె. హరినాథ రెడ్డి





కర్నూలు, సెప్టెంబర్ 4 (శ్రీచక్ర): కర్నూలు కలెక్టరేట్లోని సమాచార శాఖ ప్రాంగణంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శేషనాగ గణపతిని గురువారం శ్రీచక్ర మీడియా సంస్థ ఎండీ డా..హరినాథ రెడ్డి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగాగణపతి లడ్డు వేలంలో రూ. 10,116 వేలకు దక్కించుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పాత్రికేయులు వార్తా సేకరణతోపాటు సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనడంప్రశంసనీయం అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసినఈశేషనాగగణపతిఉత్సవంఐకమత్యం,సానుభూతి,మరియు సేవాభా వాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గణనాథుడి ఆశీస్సులతో మీ కుటుంబాలకు సుఖశాంతులు కలగాలి, విఘ్నాలు తొలగి విజయాలు కలగాలని కోరుకుం టున్నాఅని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ గణపతి ఉత్సవ కమిటీసభ్యులు,మంజునాథ్,రామకృష్ణ, సాయికుమార్ నాయుడు, శ్రీనివాసులు, కమలాకర్, విద్యాసాగర్, శ్రీనాథ్ రెడ్డి, విజయ్, ప్రసాద్, రాఘవేంద్ర, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిని వీడని డెంగ్యూ జ్వరాలు డెంగ్యూ జ్వరానికి 7ఏళ్ల చిన్నారి మృతి.

### 9కి చేరిన డెంగు జ్వరాలు,పిల్లలకు ఎక్కువగా జ్వరాలు





వెల్దుర్తి సెప్టెంబర్ 4( శ్రీ చక్ర): వెల్దుర్తిలో డెంగ్యూ జ్వరాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. ఇప్పటికి 9 డెంగు జ్వరాలు జ్వరాలతో పిల్లలు మంచం పట్టారు. 7 సంవత్సరాల చిన్నారి మృతి చెందినది. గ్రామంలో వార్డులలో మురికి నీరు కాలువలు లేనందున కాలనీవాసులు జ్వరాల బారిన పడుతున్నారు పంచాయతీ వారు కాలువలు ఉన్నచోట, మురికి నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చల్లాలి, వారు ఎప్పుడో నెలకు ఒకసారి గ్లీజింగ్ పౌడర్ చల్లినామంటే చల్లినామని, బ్లీచింగ్ పౌడర్ చల్లుతారు దోమల మందు పిచికారి చేయడం లేదు. గ్రామంలో దోమల పొగ కొట్టడం లేదని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. దోమ కాటుకు డెంగ్యూ జ్వరాలతో వెల్దుర్తి మంచం పట్టినది అధికారులు చీమకుట్టినంత కూడా లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు పెంచాలని, 30 పడకల స్వాతి సరిపోవడం లేదు రోజురోజుకు పేషెంట్లు ఎక్కువ అవుతున్నారు, సిబ్బంది తక్కువగా ఉన్నారని, రోజురోజుకు డెంగు జ్వరాలు ఎక్కువవుతున్నాయి, డెంగ్యూ జ్వరాలతో భయాందోళనకు గురి అవుతున్న వెల్దుర్తి ప్రజలు, 15వ వార్డులో 2 సంవత్సరం పాప దేవాన్ని 15వ వ వార్డు నిక్కుల్ అనే వ్యక్తి ఒకటో వార్డులో ఇంటర్ విద్యార్థిని విజయ ఇంకా అనేక మంది పిల్లలకు డెంగ్యూ జ్వరాలతో ఆస్పత్రిలో ఫాలో అవుతున్నారు మరి కొందరు కర్నూల్ హాస్పటలకు పోతున్నారు. ఇప్పటికైనా పై అధికారులు పట్టించుకోని పర్యవేక్షించి వైద్య సదుపాయాల అందించాలని ప్రజలు కోరుతున్నారు

## నంద్యాల జిల్లా డిటిఓ గా జివి.శివారెడ్డిజిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిటిఓ



నంద్యాల,(శ్రీచక్ర) సెప్టెంబర్ 4:నంద్యాల జిల్లా, జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జివి శివారెడ్డి గురువారం కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఎర్రగూడూరు గ్రామానికి చెందిన వాసుగౌడు చిన్న బీడి బంకు నడుపుతూ టీచర్ ఉద్యోగం సాధించాడు



పాములపాడు(సెప్టెంబర్-4):- (శ్రీచక్ర): , నంద్యాల జిల్లా పాములపాడు మండలం తండ్రి వెంకటేశ్వర్లు గౌడ్ అనారోగ్యంతో ఉ ండటంతో కుటుంబ జీవనోపాధి కొరకు తండ్రి నడిపే చిన్న బీడిబంకును నడుపుతూ, ఎటువంటి కోచింగ్ వెళ్లకుండా డీఎస్సీ తొలి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు సాధించాడు. నంద్యాల జిల్లా, పాములపాడు మండలంలోని, ఎర్రగూడూరు గ్రామానికి చెందిన ఈ.వెంకటేశ్వర్లు గౌడ్ కుమారుడు వాసు గౌడ్ ఉమ్మడి కర్నూలు జిల్లా స్కూల్ అసిస్టెంట్ బయాలజీలో- 79.75(643) మార్కులతో జిల్లాలో 25వ ర్యాంకు సాధించాడు.అలాగే జోన్-4 బయాలజీలో 73.91 మార్కులతో 58వ ర్యాంకు సాధించాడు.ఎటువంటి కోచింగ్ లేకుండా, ఎర్రగూడూరు గ్రామంలో కేజీ రోడ్డుపై బీడీ బంకు నడుపుకుంటూ, ఖాళీ సమయంలో బంకులోనే చదువుతూ డీఎస్సీలో ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్నేహితులు, గ్రామస్తులు వాసు గౌడ్ కు అభినందనలు తెలియజేశారు

## ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో

కర్నూలు హాస్పిటల్:-కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ ఉ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు గారు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఆసుపత్రి అడిషనల్ డి ఎం ఈ ఉసూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేశుని పూజలో పాల్గొన్నారు ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, ఇతర విభాగాధిపతులు అందరూ కలిసి వినాయకుడిని ప్రార్థించి రోగులు త్వరగా కోలుకోవాలని, ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గణేశుని ఆశీస్సులతో ఆసుపత్రిలో పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్ కు దోచిపెడతారు.?

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ సెప్టెంబర్ 4, (న్యూస్ పల్స్) ,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు.గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తరు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు. అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తినిపించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు. అని వ్యాఖ్యానించారు. ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడికి వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా. ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా..అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

# కొత్తపల్లి-హుస్నాబాద్ 4 లైన్ పనులపై సమీక్ష

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ సెప్టెంబర్ 4, కరీంనగర్- కొత్తపల్లి హుస్నాబాద్ నాలుగు వరుసల రహదారి నిర్మాణం వేగవంతం కోసం అవసరమైన చర్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాలుగు వరుసల రహదారి కోసం ఇప్పటికే మార్కింగ్ పూర్తయినందున ఎలక్ట్రికల్ వర్క్స్, బావుల పూడ్చివేత, చెట్లు కత్తిరించడం వంటి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఇప్పుడున్న రహదారిని వెడల్పు చేస్తున్నందున గ్రామాల గుండా వెళ్తున్న రహదారి నిర్మాణం కోసం గ్రామసభలు ఏర్పాటు చేసి తీర్మానం చేయాలని అన్నారు. అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించడం, కొత్త లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేయాలని అన్నారు. హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నిర్మించనున్న ఈ రోడ్డు కోసం కరీంనగర్ జిల్లా పరిధిలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, జంగపల్లి తదితర గ్రామాల పరిధిలో రోడ్డును ఆనుకొని ఉన్న బావులను పూడ్చివేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా అటవీ శాఖ అధికారి బాలామణి, ఆర్ అండ్ బి ఈఈ నరసింహాచారి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేగంగా లారీని ఢీకొట్టిన కారు..

## ఐదుగురు వ్యాపారులు మృతి



బీహార్‌లో ఈ సంఘటన జరిగింది. రాజధాని పాట్నాతో పాటు పరిసర జిల్లాల్లో పురుగుమందులు, వ్యవసాయ ఉత్పత్తుల బిజినెస్ చేస్తున్న ఐదుగురు వ్యాపారులు బిజినెస్ పని కోసం ఫతుహాకు కారులో వెళ్లారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాట్నాకు తిరిగి వస్తున్నారు.కాగా, పర్సా బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుయా మోర్ సమీపంలో జాతీయ రహదారి నంబర్ 83పై వేగంగా వెళ్తున్న ఆ కారు లారీ వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. కారు ముందు భాగం లారీ కిందకు చొచ్చుకెళ్లి ఇరుక్కుపోయింది. పెద్ద శబ్దం విన్న స్థానికులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు అక్కడకు చేరుకున్నారు. గ్యాస్ కట్టర్లు, క్రేన్ సహాయంతో రెండు గంటలు శ్రమించిన తర్వాత మృతదేహాలను కారు నుంచి బయటకు తీశారు.మరోవైపు కారు ప్రమాదంలో మరణించిన ఐదుగురు వ్యక్తులు వ్యాపారులని పోలీసులు తెలుసుకున్నారు. పాట్నాలో నివసించే 50 ఏళ్ల రాజేష్ కుమార్, 55 ఏళ్ల సంజయ్ కుమార్ సిన్హా, 38 ఏళ్ల కమల్ కిషోర్, 35 ఏళ్ల ప్రకాష్ చౌరాసియా, 38 ఏళ్ల సునీల్ కుమార్‌గా మృతులను గుర్తించారు. వారి కుటుంబాలకు సమాచారం ఇచ్చారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించారు. పరారీలో ఉన్న లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది

## ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది

కామారెడ్డి, సెప్టెంబర్ 4, (న్యూస్ పల్స్)ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కామారెడ్డి జిల్లా వరద ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. సీఎం మాట్లాడుతూ వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది. మీ ఎమ్మెల్యే మదన్ మోహన్ మీకు అండగా నిలిచి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు.కష్టం వచ్చినపుడు అండగా ఉండే వాడే నాయకుడు. మీకు అండగా ఉండి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. కష్టాల్లో ఉన్నపుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి . పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం . రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలని అన్నారు.అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు పూర్తిస్థాయిలో వరద నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు.

# గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి

## జిల్లా ఎస్పీ: రావుల గిరిధర్

వనపర్తి సెప్టెంబర్ 4, (న్యూస్ పల్స్) జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇల్లెందులో యూరియా కోసం అఖిలపక్ష నాయకుల ధర్నా



ఇల్లెందు, సెప్టెంబర్ 04 : గత రెండు నెలలుగా యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి అఖిలపక్షం ఆధ్వర్యంలో ఇల్లెందు వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు నాయకులు గురువారం ధర్నా నిర్వహించారు. కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో వినతి పత్రాన్ని కార్యాలయ తలుపునకు అంటించారు. ధర్నాకు సారంగపాణి అధ్యక్షత వహించగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు చంద్ర అరుణ, ఎన్‌డీ పార్టీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బ్రహ్మచారి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర వెంకన్న, న్యూ డెమోక్రసీ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎండీ రాసుద్దీన్, సిపిఎం జిల్లా నాయకులు ఎస్సీ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల రక్తదానం అభినందనీయం : చావా రవి


నల్లగొండ, సెప్టెంబర్ 04 : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్ నందు గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఆపదలో రక్తం అవసరమైన వారికి సహాయ పడటమే కాక, రక్తదానం చేయడం పట్ల ఉన్న అపోహలను తొలగించిన వారవుతారన్నారు. సామాజిక సేవ చేయడంలో టీఎస్‌యూటీఎఫ్ సంఘాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమాజాన్ని భాగస్వామ్యం చేసుకుని ఉద్యమిస్తున్నట్లు తెలిపారు.రక్తదాన శిబిరాన్ని నల్లగొండ డీఈఓ బొల్లారం భిక్షపతి సందర్శించి మాట్లాడారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్ రెడ్డి, టీజీఈజేఏసీ నల్లగొండ జిల్లా చైర్మన్ నాగిళ్ల మురళి, టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కా శ్రీనివాస చారి, పెరుమాళ్ల వెంకటేశం, టీఎన్‌జీఓ జిల్లా జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు భిక్షం, వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రణదేవె, టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, నలపరాజు వెంకన్న, రాచమల్ల రమాదేవి, పగిళ్ల సైదులు, కొమర్రాజు సైదులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.మురళయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎరనాగుల సైదులు, స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేశ్, టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# సిమెంట్, ఉక్కుపై జీఎస్టీ రేట్ల తగ్గింపు..

## రియల్ ఎస్టేట్‌కు ప్రోత్సాహం..!

న్యూఢిల్లీ: కేంద్రం ప్రభుత్వం జీఎస్టీలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. నాలుగు శ్లాబులను రెండింటికి కుదించింది. ఈ మార్పుతో రియల్ ఎస్టేట్‌కు ఊతం లభిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. నిర్మాణరంగంలోని పలు వస్తువల ధరలకు సంబంధించిన శ్లాబ్‌ను మార్చడంతో ఇన్‌పుట్ ఖర్చులు తగ్గుతాయని పేర్కొంటున్నారు. భారత్, ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా, ఆఫ్రికా సీబీఆర్ఈ అధ్యక్షుడు, సీఈవో అన్షుమాన్ జీఎస్టీ మార్పుతో వ్యయ ప్రభావాలను హైలెట్ చేశారు. సిమెంట్, స్టీల్, ఇతర ఇన్‌పుట్స్ సాధారణంగా మొత్తం నిర్మాణ వ్యయంలో 40-45 శాతం వాటా కలిగి ఉంటాయని తెలిపారు. దాంతో తగ్గింపు ప్రాజెక్ట్ ఖర్చులను గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొన్నారు. డెవలపర్లు ఇప్పుడు పొదుపులో కొంత భాగాన్ని గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయవచ్చని.. దాంతో గృహాలను కొనుగోలు చేసే అవకాశం పెరగడంతో అన్నిరంగాల్లో డిమాండ్‌ను పెంచుతుందన్నారు. పండుగ సీజన్‌లో సరైన సమయంలోనే జీఎస్టీ సంస్కరణలు వచ్చాయి. గృహాభివృద్ధి, మౌలిక సదుపాయాల ఆధారిత ఆర్థిక వృద్ధిపై ప్రభుత్వ విస్తృత దృష్టికి ప్రభుత్వ చర్యలు ఊతమిస్తాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.హిరనందని గ్రూప్, నరేడ్కో నేషనల్ చైర్మన్ నిరంజన్ హిరనందని కేంద్రం నిర్ణయాన్ని భారతీయ వినియోగదారులకు 'పండుగ కానుక'గా, ఆర్థిక వ్యవస్థకు వ్యూహాత్మక ప్రోత్సాహకంగా అభివర్ణించారు. రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల రంగాలకు, సిమెంట్, ఉక్కు వంటి కీలకమైన నిర్మాణ సామగ్రిపై జీఎస్టీని 28శాతం నుంచి 18శాతానికి తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణగా పేర్కొన్నారు. నిర్మాణ వ్యయంలో తగ్గుదల గృహ కొనుగోలుదారులకు బదిలీ చేయడం వల్ల.. గృహ నిర్మాణ రంగం ఎక్కువగా ప్రయోజనం పొందుతుందని హిరనందని తెలిపారు. దాంతో గృహాలు మరింత అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇది 'అందరికీ గృహనిర్మాణం' అనే ప్రభుత్వ కల సాకారానికి ఊతమిస్తుందని తెలిపారు. డెవలపర్లకు మాత్రమే కాకుండా వినియోగదారులకు, గృహనిర్మాణ రంగానికి.. భారతదేశ దీర్ఘకాలిక వృద్ధికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఇలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, నరేడ్కో జాతీయ అధ్యక్షుడు జీ హరిబాబు మాట్లాడుతూ జీఎస్టీ హేతుబద్ధీకరించడం చాలా ముఖ్యమైన దశ అని.. పరిశ్రమ హృదయపూర్వకంగా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ చర్య రియల్ ఎస్టేట్, సంబంధిత పరిశ్రమలకు ప్రత్యేక ఉపశమనం కల్పిస్తుందని హరిబాబు తెలిపారు. రియల్ ఎస్టేట్ రంగానికి, దేశ వృద్ధికి ఒక విజయమని.. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక ఊపును సృష్టించే ప్రగతిశీల చర్యగా భావిస్తున్నామన్నారు.




# వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ

మంథని ,మంథని పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద అల్పాహారం పంపిణీ చేస్తున్నమంథని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకుడు పుప్పాల తిరుపతి దంపతులను పలువురు ప్రజలు అభినందిస్తున్నారు. పట్టణంలో ఎస్ఆర్ఆర్ ఉడిపి హోటల్ నిర్వహించుకుంటూ జీవిస్తున్న ఈ దంపతులు తమ సంపాదనలో కొంత భాగం ప్రతి సంవత్సరం వినాయక చవితి నవరాత్రుల్లో అల్పాహార పంపిణీకి ఖర్చు చేస్తున్నారు. మంథని పట్టణంలోని జ్యోతిరావు పూలె కాలనీ, మర్రివాడలో నెలకొల్పిన వినాయక మండపాల వద్ద ప్రజలకు పుప్పాల భాగ్యలక్ష్మీ-తిరుపతి దంపతులు అల్పాహారాన్ని అందజేశారు.

# ఒంగోలు జనసేనలో కుంపట్లు

ఒంగోలు, సెప్టెంబర్ 4, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ? ఒడా చైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులయ్యారు. పదవీ స్వీకార కార్యక్రమాన్ని కూడా మాంఛి? అట్టహాసంగా నిర్వహించారు. పార్టీకి చెందిన కీలక నేతలు, టీడీపీ మంత్రులు, ఇతర ముఖ్య నేతలంతా అటెండయ్యారు. అయితే ఏంటంట? అదంతా రొటీనే కదా? ఇప్పుడు కొత్తగా చెప్పొచ్చేది ఏంటంటారా? జస్ట్ వెయిట్. అసలు ట్విస్ట్ అక్కడే ఉంది. ఒడా ఛైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అంతా హాజరయ్యారుగానీ? అదే?. జనసేనలో ఉన్న కీలక నాయకుడు, ఒంగోలు నియోజకవర్గానికే చెందిన మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి కనీసం కాకితో కూడా కబురు పెట్టలేదన్న వ్యవహారం పొలిటికల్‌గా కలకలం రేపుతోంది. అంతేకాక రియాజ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పెట్టిన ఫ్లెక్సీల్లో కూడా ఎక్కడా బాలినేని ఫోటో కనీసం చిన్నదిగా కూడా వేయకపోవడం చర్చనీయాంశం అయ్యింది. దీని మీద బాలినేని వర్గం తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతోందట. వైఎస్ కుటుంబ బంధువైన బాలినేని.. 2019 జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా పని చేశారు. రెండున్నరేళ్ళ తర్వాత పునర్వ్యవస్థీకరణలో బాలినేనిని తప్పించారు జగన్. గత ఎన్నికల్లో ఒంగోలు నుంచి మరోసారి పోటీ చేసి ఓడిపోయారాయన. అటు నియోజకవర్గంలో పుష్కర కాలంగా బాలినేని, టీడీపీ నేత దామచర్ల జనార్దన్ మధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది.నాలుగుసార్లు ఇద్దరూ ముఖాముఖి తలపడితే చెరో రెండుసార్లు గెలిచారు. అయితే? 2024 ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో వైసీపీని వదిలి జనసేనలో చేరారు బాలినేని శ్రీనివాసరెడ్డి. ఒకే కూటమిలో ఉన్నా? బాలినేని, దామచర్ల మధ్య వైరం ఏ మాత్రం తగ్గలేదు. మాజీమంత్రి జనసేనలో చేరే సందర్భంలో కూడా తీవ్రంగా వ్యతిరేకించారు సిట్టింగ్ ఎమ్మెల్యే దామచర్ల. ఆ టైంలో ఫ్లెక్సీలను చించివేతలు కూడా జరిగాయి. కూటమి అన్నాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరని స్వయంగా పవన్ కళ్యాణ్ ఇదే జిల్లాలో చెప్పాక కూడా మాజీ మంత్రి అనుచరులు పెట్టిన హరిహరవీరమల్లు సినిమా ఫ్లెక్సీలను తొలగించటం హాట్ టాపిక్ అయింది. ఈ పరిణామ క్రమంలో తాజాగా ఒడా ఛైర్మన్ పదవీ ప్రమాణ కార్యక్రమం గ్యాప్‌ను మరింత పెంచిందని అంటున్నారు పొలిటికల్ పండిట్స్. అధికారిక కార్యక్రమం, పైగా సొంత పార్టీ నాయకుడు ఛార్జ్ తీసుకుంటున్న సందర్భం.అయినా సరే? మాజీ మంత్రికి ఆహ్వానం పంపకపోవడం గురించి గట్టిగానే మాట్లాడుకుంటున్నారు ఒంగోలు పొలిటికల్ సర్కిల్స్‌లో. ఇన్నాళ్ళు టీడీపీ వర్సెస్ జనసేన అన్నట్టుగా ఉన్న వార్? ఇప్పుడు జనసేన వర్సెస్ జనసేనగా మారిపోయిందని అంటున్నారు. ఒకటి ఒంగోలు టీడీపీ ఎమ్మెల్యేతో కలిసుండే జనసేన గ్రూప్‌కాగా? రెండోది బాలినేని శ్రీనివాసరెడ్డి గ్రూప్‌గా విడిపోయినట్టు కనిపిస్తోందని అంటున్నారు పరిశీలకులు. టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల కృషివల్లే తనకు ఒడా ఛైర్మన్ పదవి వచ్చిందని భావిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ ఆహ్వానాలను కూడా ఆయన చెప్పినట్టే పంపారట. అందుకే సొంత పార్టీ నేత అయినా? బాలినేనికి కనీస పిలుపులు లేకపోగా?ఫ్లెక్సీల్లో ఎక్కడా ఆయన ఫోటో సైతం కనిపించలేదంటున్నారు. అలాగే బాలినేనితో కలివిడిగా ఉంటున్న జనసేన ఏకైక కార్పొరేటర్ ములగా రమేష్, ఆ పార్టీ మహిళా నేత రాయపాటి అరుణకు కూడా ఆహ్వానాలు వెళ్లలేదట. ఒంగోలులో భారీ కార్యక్రమాన్ని నిర్వహించినా? జనసేనలో ఓ వర్గం అంటూ తమను పక్కన పెట్టడంపై వాళ్ళు కూడా గట్టిగానే ఫైర్ అవుతున్నట్టు తెలిసింది.మరోవైపు అదేసభలో మాట్లాడిన టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ బాలినేనిని మరోసారి టార్గెట్ చేసి మాట్లాడటం కూడా వివాదాస్పదం అవుతోంది. ఎన్నికల తర్వాత జనసేనలోకి వచ్చిన వారికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదన్నట్లుగా మాట్లాడారు దామచర్ల. వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులు కుల రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాట్లాడటంపై కూడా చర్చించుకుంటున్నారట ఒంగోలులో. ఈ క్రమంలో? ఒంగోలు పరిణామాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లాలని భావిస్తున్నారట జనసేన నేతలు. ఇది పార్టీలో కూడా వర్గపోరుకు దారి తీస్తుందని, తీవ్రంగా డ్యామేజ్ జరుగుతుందని భావిస్తోంది ఒంగోలు జనసేనలోని ఓ వర్గం. అటు బాలినేని కూడా సెప్టెంబర్ మొదటి వారంలో పవన్ కళ్యాణ్ తో పాటు సీఎం చంద్రబాబును కూడా కలిసే అవకాశం ఉందంటున్నారట. మొత్తంగా దీన్ని చూస్తుంటే ఒంగోలు కూటమిలో రచ్చ రంబోలా అయ్యేట్టే ఉందంటున్నారు పరిశీలకులు.

# హమ్మయ్య..కొంత ఉపశమనం...

కడప సెప్టెంబర్ 4,వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ కి చేరుకుని ఘన నివాళులర్పించారు. ఆయన వర్ధంతి సందర్భంగా కుటుంబ సబ్యులు, వైసీపీ నేతల నివాళి ప్రతి ఏడాదీ జరిగేదే అయినా ఈసారి మాత్రం కాస్త ప్రత్యేకం. వైఎస్ఆర్ కుటుంబం ముక్కలు చెక్కలైపోయిందనే వార్తల నేపథ్యంలో.. ఆ ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టారు విజయమ్మ. కొడుకు జగన్ ని, కోడలు భారతిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నారు. తమ మధ్య ఎలాంటి పొరపొచ్చాలు లేవనే సంకేతాలిచ్చారు. వైఎస్ఆర్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు మొదలై ఇద్దరూ వేరుపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజకీయ వైరుధ్యం కూడా మొదలైంది. వైఎస్ వివేకా మరణంతో మరింత గ్యాప్ పెరిగింది. ఇక విజయమ్మ ఈ ఎపిసోడ్ లో కుమార్తె షర్మిలకే మద్దతివ్వడం, ఓ దశలో కంపెనీల్లో వాటాల విషయంలో జగన్ తో విభేదించడం, కోర్టుకెక్కడంతో వైఎస్ఆర్ కుటుంబం టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది. రాజకీయ ప్రత్యర్థులకు అనుకోని అస్త్రాలను చేతికందించింది. ఇటీవల కాలంలో వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబ సభ్యులంతా ఇడుపులపాయకు చేరుకున్నా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉండేది పరిస్థితి. ఆమధ్య విజయమ్మ పుట్టినరోజు సందర్భంగా, మదర్స్ డే సందర్భంగా జగన్ సోషల్ మీడియా ద్వారా ఆమెకు శుభాకాంక్షలు చెప్పకపోవడం మరింత సంచలనంగా మారింది. అన్న-చెల్లి మధ్యే కాదు.. తల్లి-కొడుకు మధ్య కూడా మాటల్లేవనే ప్రచారం మొదలైంది. తల్లిని, చెల్లిని తన్ని తరిమేసిన జగన్ అంటూ ప్రత్యర్థి వర్గం తీవ్ర విమర్శలు చేస్తున్నా కవర్ చేసుకోలేని పరిస్థితి వైఎస్ కుటుంబానిది. సడన్ గా ఏమైంది..? గొడవలు మొదలయ్యాక ఇటీవల వైఎస్ఆర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కుటుంబమంతా ఒకేసారి కలసిన దాఖలాలు లేవు. ఒకవేళ కలసినా ఎవరికి వారే అన్నట్టుగా ఉండేవారు. కానీ ఈసారి సడన్ గా విజయమ్మ చొరవ తీసుకుని జగన్ తోపాటు భారతిని కూడా దగ్గరకు తీసుకోవడం ఆసక్తిగా మారింది. అసలు అత్తా కోడళ్లకు గొడవలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో వారిద్దరూ అన్యోన్యంగా ఉండటం వైసీపీలో సంతోషాన్ని నింపిందని చెప్పాలి. ఇక సాక్షి మీడియా కూడా ఈ ఫోటోల్ని హైలైట్ చేస్తూ వార్తలిస్తోంది. సోషల్ మీడియాలో సంబరం.. విజయమ్మ-జగన్ కలసిపోయారని, వైఎస్ఆర్ ఫ్యామిలీలో విభేదాలు సమసిపోయాయని సోషల్ మీడియాలో జగన్ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అయితే షర్మిలతో ఆస్తి తగాదాలు తేలే వరకు ఈ వ్యవహారం నివురుగప్పిన నిప్పులా ఉంటుందనే చెప్పాలి. షర్మిల-జగన్ కలిస్తే అది సంచలనం కానీ, తల్లీ కొడుకులు కలవడంలో వింతేముంది అని ప్రత్యర్థులు కామెంట్లు చేస్తున్నారు. ఈ కామెంట్ల సంగతి ఎలా ఉన్నా.. వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా వైసీపీకి విజయమ్మ పెద్ద ఊరటనిచ్చారనే చెప్పాలి.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డీవో

అమలాపురం అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆదేశాలపై ఆర్డీఓ కె.మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరుపై అటెండెన్స్ రిజిస్టర్ ను ఆర్డీఓ తనిఖీ చేశారు. ఆర్డీఓ తనిఖీలో నలుగురు వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్ విధులకు దుమ్మా కొట్టినట్లు తేలింది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి విధులకు వైద్యులు సక్రమంగా హాజరు కావడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు రావడంతో తనిఖీ చేయమని ఆర్డీఓ కు ఆదేశాలు ఇచ్చారు. ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై కూడా ఆర్డీఓ ఆరా తీశారు. రోగులను చులకనగా చూస్తున్నారని వైద్యులు డ్యూటీకి రావడం లేదని ఒక రోగి బంధువు ఆర్డీఓ కు ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి తనిఖీ సందర్భంగా తమ దృష్టికి వచ్చిన విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిక ఇచ్చినట్లు మాధవి తెలిపారు.

# రెచ్చిపోతున్న సింహపురి గ్యాంగ్ లు

నెల్లూరు, సెప్టెంబర్ 4, నెల్లూరు ఒకప్పుడు ప్రశాంతంగా ఉండేది. పచ్చని పొలాలు.. పెన్నా నీటితో పండే ధాన్యపు సిరులతో కళకళలాడేది. అలాంటి నెల్లూరు ఇటీవల కాలంలో రౌడీషీటర్లకు నిలయంగా మారింది. నెల్లూరు కంటే పొరుగున ఉన్న ఒంగోలులో రౌడీషీటర్లు 1980వ దశకంలో ఎక్కువగా ఉండేవారు. సుపారీ గ్యాంగ్ లు కూడా ఒంగోలులో ఎక్కువగా ఉండేవి. హత్యలు, అత్యాచారాలు ఎక్కువగా ఒంగోలు ప్రాంతంలోనే జరిగేవి. కానీ మారుతున్న కాలక్రమంలో ఇప్పుడు ఆ జబ్బు ఒంగోలు నుంచి పక్కనే ఉన్న నెల్లూరుకు అంటుకున్నట్లే కనిపిస్తుంది. నెల్లూరులో రౌడీషీటర్లు ఎక్కువగా కనిపిస్తున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లోనూ సుపారీ గ్యాంగ్ లుగా నెల్లూరోళ్లనే ఎంచుకుంటున్నారు. ఒంగోలు కొద్దిగా శాంతి భద్రతల విషయంలో సరైన దారిలో పయనిస్తుండగా నెల్లూరు మాత్రం గాడి తప్పిందన్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చెన్నైకి సమీపంలో ఉన్న నెల్లూరులో ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడే వారు ఎక్కువ. అలాగే బంగారు వ్యాపారులు కూడా అధికమే. అనేక మంది కళాకారులకు కూడా నాడు నెల్లూరు నిలయంగా ఉండేది. దివంగత ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం అక్కడ జన్మించి తన పాటలతో దేశాన్ని ఉర్రూతలూగించారు. ఇక సినిమా నటులకు కూడా నెల్లూరులో కొరతలేదు. చెన్నై పక్కనే ఉండటంతో ఉపాధి కోసం కూడా యువత ఎక్కువగా అక్కడకు వెళ్లి కష్టపడి పనిచేసుకుంటూ జీవనం సాగించే వారు. కానీ నెల్లూరులో నేడు రౌడీ గ్యాంగ్ లు పెరిగిపోయాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ రౌడీషీటర్లు చెలరేగిపోతున్నారంటున్నారు. ఇటీవల నెల్లూరు సుపారీ గ్యాంగ్ ఒంగోలులో తెలుగుదేశం పార్టీ నేత వీరయ్య చౌదరి హత్యలోనూ నెల్లూరు గ్యాంగ్ ప్రమేయం ఉందని అందరికీ తెలిసిందే. అలాగే మలక్ పేట్ లో జరిగిన చందు రాథోడ్ హత్య కేసులో కూడా నెల్లూరోళ్ల ప్రమేయం ఉందని పోలీసులు అనుమానించారు. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ హత్యలు జరిగినా నెల్లూరు రౌడీ షీటర్ల ప్రమేయం ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది. అక్కడ శాంతిభద్రతల వైఫల్యంతో పాటు రాజకీయ నాయకుల వైఖరి గతంలో కంటే మార్పు కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఇటీవల రౌడీషీటర్ శ్రీకాంత్, అరుణల వ్యవహారం కూడా నెల్లూరులో కలకలం రేపింది. ఈ ఇద్దరి వెనక రాజకీయ నేతలు, పోలీసు అధికారుల ప్రమేయం ఉందన్న విషయమూ గుర్తించారు. శ్రీకాంత్ పెరోల్ విషయమూ వివాదంగా మారిన నేపథ్యంలో తాజాగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని హతమారిస్తే డబ్బులే డబ్బులంటూ రౌడీషీటర్లు మాట్లాడుకున్న వీడియో వైరల్ గా మారింది. ఈ వీడియోలో శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ తో పాటు మరికొందరు అనుచరులున్నారు. దీంతో నెల్లూరు రౌడీషీటర్లకు అడ్డాగా మారిందని పోలీసు రికార్డుల్లోకి కూడా ఎక్కింది. అయితే రౌడీషీటర్లు, రౌడీ మూకలు, సుపారీ గ్యాంగ్ లు పేట్రేగిపోవడానికి ప్రధాన కారణం పోలీసుల వైఫల్యమేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఛేనేతల కోసం కార్యక్రమం....

గుంటూరు, సెప్టెంబర్ 4, ఏపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించే దిశగా కీలక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను ఇంటి వద్దకే డెలివరీ చేసేలా చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు, రెడీ మేడ్ దుస్తులనుఆఫ్ లైన్,ఆన్ లైన్‌లోనూఅందుబాటులోకి తెస్తున్నట్లుమంత్రిసవిత వివరించారు.చేనేత రంగం అభ్యున్నతి కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో నేతన్నల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకునేందుకు పలు సంస్కరణలు చేపడుతోంది. చేనేత కార్మికుల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తోంది. అలాగే పవర్ లూమ్స్ యజమానులకు కూడా నెలకు 500 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అందిస్తున్న సంగతి తెలిసిందే. వీటితో పాటుగా థ్రిఫ్ట్ ఫండ్‌కు నిధులు కేటాయింపు ద్వారా చేనేతలకు ఆర్థిక భరోసాను అందిస్తోంది. చేనేత రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేనేత వస్త్రాలకు జీఎస్టీ భారం కూడా భరించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలు అందించటంతో పాటుగా.. చేనేత వస్త్రాల వినియోగాన్ని పెంచేందుకు ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలను డోర్ డెలివరీ ద్వారా ఇంటి వద్దకే అందించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని మంత్రి సవిత వెల్లడించారు.త్వరలోనే చేనేత వస్త్రాలు ఇంటి ముందుకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేనేతకు మహర్దశ ప్రారంభమైందన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు చేనేత ఉత్పత్తులకు మార్కెంటింగ్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంలో భాగంగా.. ఏపీలో, జాతీయ స్థాయిలో చేనేత బజార్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. ఆప్కో ద్వారా ఇంటి వద్దకే చేనేత వస్త్రాలు అందించే సదుపాయం తెస్తున్నట్లు మంత్రి సవిత వివరించారు. ఇందులో భాగంగా ఈ కామర్స్ సంస్థల ద్వారా అమ్మకాలు ప్రారంభించినట్లు వెల్లడించారు.పోచంపల్లి, మంగళగిరి, ధర్మవరం పట్టు చీరలతో పాటుగా ఆప్కో ద్వారా రెడీమేడ్ దుస్తులు కూడా ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టినట్లు మంత్రి సవిత వెల్లడించారు. పిల్లలు, మహిళలు, యువత, అన్ని వర్గాలను ఆకర్షించేలా.. ఆప్కో ద్వారా చేనేత, రెడీమేడ్ దుస్తులను ఆన్ లైన్, ఆఫ్‌లైన్‌లో అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందన్న మంత్రి సవిత.. నేత కార్మికులకు సంవత్సరం పొడుగునా ఉపాధి, పని ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

# ఎన్నికలకు రెడీ అవుతున్న ఏపీ సర్కార్

విజయవాడ, సెప్టెంబర్ 4, ఏపీలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగియడానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేస్తోంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని పంచాయితీ రాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు రాశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించాలని ఆ లేఖలో కోరారు. ప్రస్తుత సర్పంచుల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ తో ముగియనుంది. మార్చిలో మున్సిపాలిటీలకు సంబంధించి పాలకవర్గాల పదవి కాలం ముగియనుంది. అయితే ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందు ఎన్నికలు నిర్వహించే అవకాశం మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లో ఉంది. అందుకే జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ భావిస్తోంది.తక్షణం ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభిస్తే.. జనవరి నాటికి నిర్వహణ సాధ్యమవుతుందని ఎన్నికల కమిషన్భావిస్తోంది. అక్టోబర్ 15లోగా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15లోగా ఎన్నికల అధికారుల నియామకాన్ని చేపట్టాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయాలి. డిసెంబర్ 15 లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్, అదే నెలలో ఫలితాలు ప్రకటించేలా చేయాలన్నది ఎన్నికల కమిషన్ ప్రణాళిక.మరోవైపు జూలైలో ఎంపీటీసీ/ జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధులు ఉన్నారు. అయితే అభివృద్ధి పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాలను తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల విషయంలో పంచాయతీల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని పంచాయతీల్లో పనులకు అవరోధాలు ఏర్పడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు కావడంతో అడ్డుపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వీలైనంత త్వరగా కొత్త పాలకవర్గాలను తెచ్చి.. అభివృద్ధి పనులను పరుగులెత్తించాలని ప్రభుత్వం భావిస్తోంది.

# పాఠాలు చెప్పాల్సిన పండితుడు?.

## పీకలదాకా తాగొచ్చాడు..ఇంకేముంది!..

కొమురం,పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులు.. పట్టపగలే పీకల దాకా తాగి పడిపోయాడు. చదువు చెప్పేవారు లేక పిల్లలంతా బిక్క మొహం వేశారు. ఈ ఘటన కొమురం భీమ్ జిల్లాలో చోటు చేసుకుంది.జైనూర్ మండలం సుకుద్పల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ గీఆ పనిచేస్తున్న విలాస్ మద్యం సేవించి విధులకు హాజరయ్యాడు. తరగతి గదిలోకి వచ్చి పిల్లలకు చదువు చెప్పకుండా టేబుల్ దగ్గర పడిపోయాడు. ఇదంతా గమనించిన గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు.దీంతో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారులు విచారణ చేపట్టారు. అధికారుల నివేదికతో జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకులు ఎస్జీటీ విలాస్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

# తిరుమలకు సీప్లేన్...

తిరుమల, సెప్టెంబర్ 4, ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా కీలక చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఈ క్రమంలోనే సీప్లేన్ సర్వీసులు ప్రారంభించే ఆలోచన చేస్తోంది. ఇప్పటికే విజయవాడ శ్రీశైలం మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అమరావతి, గండికోట, తిరుపతిలో ప్రారంభించేందుకు చర్యలు మొదలయ్యాయి. తిరుపతి కళ్యాణి డ్యావ్ జలాల్లో ఏరోడ్రోవ్ నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం వినూత్న ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా చేపట్టిన కార్యక్రమమే సీప్లేన్ సర్వీసులు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి శ్రీశైలం రిజర్వాయర్ వరకూ సీప్లేన్ ట్రయల్ రన్ ఇప్పటికే నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ విజయవంతం కావటం మరిన్ని ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా తర్వాతి దశలో అమరావతి, తిరుపతి, గండికోట ప్రాంతాలలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది. పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ఎయిర్ కనెక్టివిటీ పెంచేందుకు ఏపీ ప్రభుత్వం ఎనిమిది ప్రాంతాల్లో సీప్లేన్ సేవలు ప్రారంభించాలని ప్రతిపాదించింది. అందులో అమరావతి, తిరుపతి, గండికోట, అరకు, లంబసింగి, కోనసీమ, శ్రీశైలం, రుషికొండ ప్రాంతాలు ఉన్నాయి.అయితే ఈ ఎనిమిదిలో తొలివిడతగా అమరావతి, తిరుపతి, గండికోటలో సీప్లేన్ సేవలు అందుబాటులోకి తేవాలని ఏపీ పర్యాటక శాఖ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అమరావతి ప్రకాశం బ్యారేజీ, తిరుపతిలోని కళ్యాణి డ్యామ్, గండికోట రిజర్వాయర్ వద్ద వాటర్ ఏరోడ్రోమ్స్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీస్ ఏర్పాటుపై కీలక అప్ డేట్ వచ్చింది. తిరుపతికి 15 కిలోమీటర్ల దూరంలో ఉండే కళ్యాణి డ్యామ్ జలాల్లో ఏరోడ్రోమ్ ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి డీపీఆర్‌ను ఫీడ్ బ్యాక్ హైవేస్ అనే సంస్థ రూపొందిస్తోంది. అక్టోబర్ నాటికి డీపీఆర్ పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. మార్చి 2026 నాటికి ఏరోడ్రోమ్ ఏర్పాటు పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఉడాన్ రీజనల్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఏపీలోని 32 రూట్లను గుర్తించారు. అందులో తిరుపతిలోని కళ్యాణి డ్యామ్ కూడా ఉంది. సాంకేతిక అంశాల పరిశీలన అనంతరం కళ్యాణి డ్యామ్ వద్ద సీప్లేన్ సర్వీసులు ప్రారంభించాలని నిర్ణయించారు. రేణిగుంట ఎయిర్ పోర్టు సహకారంతో దీనిని నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు గతేడాది విజయవాడ నుంచి శ్రీశైలం వరకూ సీప్లేన్ సర్వీస్ ట్రయల్ నిర్వహించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు సీప్లేన్‌లో విజయవాడ నుంచి శ్రీశైలానికి వెళ్లి మల్లన్న దర్శనం చేసుకున్నారు. అనంతరం తిరిగి శ్రీశైలం నుంచి విజయవాడకు చేరుకున్నారు. అయితే ఈ మార్గంలో పూర్తిస్థాయిలో సీప్లేన్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చేందుకు సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి.

# నారాయణపూర్ గ్రామంలో రైతు అవగాహన సదస్సు

చొప్పదండి , కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో మునరా ఆగ్రో టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఆద్వర్యంలో గురువారం రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సంస్థ ప్రతినిధి, కరీంనగర్ డెవలప్మెంట్ ఆఫీసర్ అఖిల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు ఉపయోగకరమైన విషయాలను అవగాహన పరిచారు.అనంతరం డి.ఓ. అఖిల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత యూరియా కొరత పరిస్థితుల్లో మునరా ఎంటెక్ రైతులకు సరైన ప్రత్యామ్నాయమని తెలిపారు.పంటలకు సమయానుకూలంగా పోషకాలు అందించడంలో ఈ ఉత్పత్తి ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. పంటల అభివృద్ధికి పోషకాలు ప్రాముఖ్యమని పోషకాలు భూమిలో సమృద్ధిగా ఉన్నప్పుడే పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.ఈ రైతు సదస్సులో అధికారులు చెప్పిన సలహాలు,సూచనలు విన్న రైతులు ఈ సదస్సులో చురుకుగా పాల్గొని అధికారులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఈ రైతు అవగాహన సదస్సు వల్ల పంటలపై కొత్త విషయాలు తెలుసుకున్నామని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సదస్సు ను నిర్వహించిన నిర్వాహకులను,పంటలపై అవగాహన కల్పించిన అధికారులను రైతులు అభినందించారు.ఈ కార్యక్రమంలో సహాయకులుగా గంగాధర జూనియర్ ఆగ్రోనామిస్ట్ మధుకర్ రెడ్డి, మరియు లింగయ్య ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ మాచెర్ల భాస్కర్ గౌడ్, పలువురు సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## బీసీసీఐ అధ్యక్షుడిగా మాజీ క్రికెటర్..! ఇంతకీ ఆ ప్లేయర్ ఎవరు..?

సెప్టెంబర్ చివరలో బీసీసీఐ అధ్యక్షుడి ఎన్నికలు జరుగనున్నాయి. జులై 9న 70 సంవత్సరాలు నిండడంతో రోజర్ బిన్నీ పదవి నుంచి తప్పుకున్నారు. దాంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. బీసీసీఐ అధ్యక్షుడితో పాటు ఐపీఎల్ చైర్మన్ పదవికి ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నాయి. అయితే, ఎన్నికల సమయంలో ప్రస్తుత ఐపీఎల్ చైర్మన్ అరుణ్ కుమార్ ధుమాల్ తప్పనిసరి మూడేళ్ల కూలింగ్ పీరియడ్‌లో కొనసాగే అవకాశం ఉన్నట్లుగా సమాచారం. అదే సమయంలో ఓ ప్రముఖ క్రికెటర్‌ను బీసీసీఐ అధ్యక్షుడిని చేయాలనే ప్రణాళిక ఉన్నది. గతంలో సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీలను అధ్యక్షులుగా నియమించిన విషయం తెలిసిందే. ఈ సారి కూడా పెద్ద ఆటగాడినే అధ్యక్షుడిగా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే, ఆ ప్లేయర్ ఎవరన్నది




ఇంకా నిర్ణయించలేదని సమాచారం. ఏ క్రికెటర్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారో.. వారి కోసం అన్వేషణ మొదలైంది. ఐపీఎల్ చైర్మన్ పదవికి ఇద్దరు పేర్లు చర్చిస్తున్నారు. ఇందులో బీసీసీఐ ఉపాధ్యక్షుడి రాజీవ్ శుక్లా, ముంబయి క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సంజయ్ నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. శుక్లా గతంలో కూడా ఐపీఎల్ చైర్మన్‌గా పని చేశారు. అయితే, ఇంకా ఎవరి పేరును ఖరారు చేయలేదు. శుక్లా ఐపీఎల్ చైర్మన్ అయితే.. బీహార్ క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, బీజేపీ నాయకుడు రాకేష్ తివారీని ఉపాధ్యక్షుడిగా చేసే అవకాశం ఉంది. కొన్ని పదవులకు మాత్రం ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు లోధా కమిటీ రాజ్యాంగం మేరకు జరుగుతాయి. జాతీయ క్రీడా పరిపాలన బిల్లు ఇంకా నోటిఫై లేదు. దాని కారణంగా బిల్లు ప్రకారం ఎన్నికలు జరిగే అవకాశం లేదు.రాజీవ్ శుక్లా 2020లో ఉపాధ్యక్షుడి నియామకమయ్యారు. లోధా కమిటీ ప్రకారం, ఆయనకు మరో సంవత్సరం పదవీకాలం మిగిలి ఉంది. ఆ తర్వాత ఆయన కూలింగ్ పీరియడ్‌లో వెళ్లాల్సి ఉంటుంది. అయితే, వచ్చే ఏడాది వార్షిక సర్వసభ్య సమావేశంలో బిల్లు ప్రకారం ఎన్నికలు జరిగితే.. ఆయన కూలింగ్ పీరియడ్‌లో వెళ్లాల్సిన అవసరం ఉండదు. దేవ్‌జిత్ సైకియా జాయింట్ సెక్రటరీ, సెక్రటరీగా మూడు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్నారు. కానీ, ఆయన తదుపరి కార్యదర్శిగా కొనసాగుతారు. జాయింట్ సెక్రటరీలు రోహన్ దేశాయ్, ప్రభతేజ్ భాటియా ఒక సంవత్సరం పూర్తి చేశారు. ఇద్దరూ తమ పదవీకాలాన్ని మరికొద్ది రోజులు కొనసాగించనున్నారు.

## శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ.. తెలివి తక్కువ వాదన: సందీప్ శర్మ

ఐపీఎల్ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియా కెప్టెన్సీ ఇవ్వాలనడం సరికాదని రాజస్థాన్ రాయల్స్ వెటరన్ పేసర్ సందీప్ శర్మ అన్నాడు. ఇంత కంటే తెలివి తక్కువ పని మరొకటి ఉండదని అభిప్రాయపడ్డాడు . ఐపీఎల్‌లో జట్టును నడిపించడం, టీమిండియాకు సారథ్యం వహించడం ఒకటి కాదన్నాడు. ఆసియా కప్ 2025 కోసం ఎంపిక చేసిన భారత జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు అవకాశం దక్కని విషయం తెలిసిందే.ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేసినా..భారత టీ20 జట్టులోకి తీసుకోకపోవడంపై ఫ్యాన్స్, విశ్లేషకులు తప్పుబట్టారు. 11 ఏళ్ల తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడని, టీమిండియా కెప్టెన్‌గా నియమించాల్సిన ఆటగాడిని జట్టులోకి తీసుకోరా? అని విమర్శలు గుప్పించారు. టీమిండియాను నడిపించాల్సిన ఆటగాడిని రాజకీయాలతో పక్కనపెడుతున్నారని మండిపడ్డారు.తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన సందీప్ శర్మ.. ఈ వాదన సరికాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఐపీఎల్‌లో మెరుగ్గా రాణించినంత మాత్రాన శ్రేయస్ అయ్యర్‌ను టీమిండియాకు కెప్టెన్ చేయాలనడం సరి కాదు. ఐపీఎల్ జట్టుకు సారథ్యం వహించడం, భారత జట్టును నడిపించడం పూర్తిగా భిన్నమైన విషయాలు. ప్రజలు ముందుగా ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవాలి. బీసీసీఐకి సొంత దేశీయ లీగ్ ఉంది.



అక్కడ ఎంతో మంది ఆడుతుంటారు. కానీ అంతర్జాతీయ జట్టును ఎంపిక చేసేటప్పుడు అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంచుకుంటారు.ఆ 15 మంది ఆటగాళ్లను నడిపించే అత్యుత్తమ సారథిని ఎంపిక చేస్తారు. కానీ, ఐపీఎల్‌లో స్థానిక ఆటగాళ్లు, యువ ఆటగాళ్లు, విదేశీ ఆటగాళ్లతో మిశ్రమ జట్టు ఉంటుంది. కాబట్టి ఐపీఎల్ ప్రదర్శన ఆధారంగా అంతర్జాతీయ మ్యాచ్‌లకు కెప్టెన్ చేయాలని అడగడం అర్థరహితం.'అని సందీప్ శర్మ చెప్పుకొచ్చాడు.సందీప్ శర్మ అభిప్రాయం పక్కన పెడితే.. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ అద్భుతంగా ఉంది. అతను ఐపీఎల్‌లోనే కాకుండా దేశవాళీ టోర్నీల్లో కూడా ముంబైని అద్భుతంగా నడిపించాడు. 2024-25 విజయ్ హజారే ట్రోఫీలోనూ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 325 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లోనూ కేకేఆర్‌ను విజేతగా నిలబెట్టిన అయ్యర్.. పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్ చేర్చాడు.

## ఆటకు అమిత్ మిశ్రా వీడ్కోలు.. చెక్కు చెదరని ఐపీఎల్ రికార్డ్!

టీమిండియా వెటరన్ లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా రిటైర్మెంట్ ప్రకటించాడు. అన్ని రకాల క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు గురువారం మీడియాకు వెల్లడించాడు. 42 ఏళ్ల అమిత్ మిశ్రా.. తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో భారత్ తరఫున 22 టెస్ట్‌లు, 36 వన్డేలు, 10 టీ20 మాత్రమే ఆడి వరుసగా 76, 64, 16 వికెట్లు పడగొట్టాడు. గాయాల బెడదతో పాటు యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.'నా 25 ఏళ్ల క్రికెట్ జీవితం చిరస్మరణీయం. ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేష అధికారులు, సహాయక సిబ్బంది, నా సహచర ఆటగాళ్లు, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు. నేను ఎక్కడ, ఎప్పుడు ఆడినా మద్దతు ఇచ్చి, ప్రేమ చూపిన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. వారి వల్లే నా క్రికెట్ ప్రయాణం మరింత చిరస్మరణీయమైంది. క్రికెట్ నాకు లెక్కలేనన్ని మధుర జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో నేను గడిపిన ప్రతి క్షణం జీవితాంతం గుర్తుంచుకునే మధుర జ్ఞాపకమే.'అని ఓ వార్త సంస్థతో అమిత్ మిశ్రా అన్నారు.అమిత్ మిశ్రా.. 2003లో బంగ్లాదేశ్‌తో జరిగిన వన్డే ట్రై సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2008లో ఆస్ట్రేలియాతో మోహాలీ వేదికగా జరిగిన మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన అమిత్ మిశ్రా.. 2010లో జింబాబ్వేతో తొలి టీ20 మ్యాచ్ ఆడాడు. 2013లో జింబాబ్వేతో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో 18 వికెట్లు పడగొట్టి జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అమిత్ మిశ్రా సమం చేశాడు. బంగ్లాదేశ్ వేదికగా జరిగిన 2014 టీ20 ప్రపంచకప్ ఆడిన మిశ్రా 10 వికెట్లు తీసాడు. ఈ టోర్నీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.2017లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన మిశ్రా.. ఐపీఎల్‌తో దేశవాళీ క్రికెట్‌లో కొనసాగాడు. ఐపీఎల్‌లో చివరి మ్యాచ్‌ను 2024లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున రాజస్థాన్ రాయల్స్‌తో ఆడాడు. ఈ ఏడాది టోర్నీకి దూరంగా ఉన్నాడు. ఐపీఎల్‌లో 162 మ్యాచ్‌లు ఆడిన మిశ్రా 23.82 సగటు, 7.37 ఎకానమీతో 174 వికెట్ల పడగొట్టాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఏడో హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలోనే మూడు హ్యాట్రిక్స్ తీసిన ఏకైక బౌలర్ అమిత్ మిశ్రానే కావడం విశేషం.2008లో ఢిల్లీ డేర్ డెవిల్స్ తరఫున తొలి హ్యాట్రిక్ సాధించిన అమిత్ మిశ్రా, కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున 2013లో హ్యాట్రిక్ వికెట్ తీసాడు. కోచ్‌గా, కామెంటేటర్‌గా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించాలని అమిత్ మిశ్రా భావిస్తున్నాడు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌తో ప్రేక్షకులతో టచ్‌లో ఉండాలని నిర్ణయించుకున్నాడు.




## చిక్కుల్లో శిఖర్ ధావన్.. బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు రావాలని ఈడీ సమన్లు




బెట్టింగ్ యాప్స్ వ్యవహారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విచారణ ఎదుర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ (కూడా ఆ లిస్ట్‌లో చేరిపోయారు. బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు హాజరు కావాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు శిఖర్ ధావన్‌కు తాజాగా సమన్లు జారీ చేశారు. 1లీఃవబి అనే యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన కేసులను ఈడీ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్స్ చాలా మంది వ్యక్తులతో పాటు పెట్టుబడిదారులను రూ.కోట్లల్లో మోసం చేయడంతో పాటు భారీ మొత్తంలో పన్ను ఎగవేసినట్లు ఆరోపణలున్నాయి. ఇక నిషేధిక బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా ఇప్పటికే పలువురు టాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు కూడా విచారణకు హాజరైన విషయం తెలిసిందే. మాజీ క్రికెటర్ సురేశ్ రైనా సైతం గత నెల ఈడీ ముందు హాజరయ్యారు.

## ఐపీఎల్ అభిమానులకు షాక్..! టికెట్లపై 40శాతం జీఎస్టీ..!




కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వస్తు, సేవల పన్ను (ఊూ) విధానంలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకుంది. పన్నుల విధానాన్ని సరళతరం చేస్తూ ఇప్పటి వరకు ఉన్న నాలుగు శ్లాబులను కేవలం రెండు శ్లాబులకు కుదిరించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ మండలి సమావేశంలో పలు కీలక తీసుకున్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న 12శాతం, 28శాతం శ్లాబులను తొలగించారు. ఇకపై 5శాతం, 18శాతం జీఎస్టీ శ్లాబులు మాత్రమే ఉంటాయి. కొత్త జీఎస్టీ శ్లాబులు ఈ నెల 22 నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, ఈ నిర్ణయంతో సామాన్యులకు కొంత వరకు ఊరట కలిగినా.. దేశంలో అత్యంత ప్రజాధారణ పొందిన క్రికెట్‌పై భారీగా ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై ఏకంగా 40శాతం పన్ను విధించాలని జీఎస్టీ మండలి నిర్ణయించింది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఎఖఒ) వంటి క్రికెట్ ఈవెంట్లపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. ఇకపై ఐపీఎల్ స్పోర్ట్స్ ఈవెంట్ల టికెట్ల విక్రయాలపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. దాంతో టికెట్ ధరలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది. దాంతో ప్రేక్షకుల జేబులపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అయితే, 40శాతం రేటు ఐపీఎల్ వంటి ఈవెంట్లకు మాత్రమే వర్తించనున్నది. మరోవైపు, గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌లపై ఈ భారీ పన్ను విధించే అవకాశం లేదు. గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌కు టికెట్ రూ.500 వరకు ఉంటే.. గతంలో మాదిరిగానే జీఎస్టీ ఉండదు. రూ.500 కంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం చొప్పున జీఎస్టీ కొనసాగుతుంది. అంటే, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా టోర్నమెంట్ల ప్రేక్షకులపై ఎటువంటి అదనపు భారం ఉండదన్న మాట.బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలను 40 శాతం పన్ను పరిధిలోకి తీసుకురావాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ఈ రంగాల వ్యాపారాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరనున్నది. అయితే, జీఎస్టీ స్లాబ్‌లో మార్పుల కారణంగా ఐపీఎల్ వంటి ఫ్రాంచైజ్ ఆధారిత ఈవెంట్‌లు ఖరీదైనవి మారనుండగా.. గుర్తింపు పొందిన ఈవెంట్లలో పాల్గొనే ప్రేక్షకులకు మాత్రం ఉపశమనం కలుగనున్నది. ఈ నిర్ణయం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఒక కీలకమైన అడుగు అని నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలంలో, ప్రేక్షకుల భాగస్వామ్యం, ఐపీఎల్‌లాంటి ఈవెంట్ల ప్రజాధారణపై ప్రభావం కనిపిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## సెమీస్‌కు జానిక్ సిన్నర్, ఒసాక.. స్వైటెక్, ముచోవా ఔట్!

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో రెండో సీడ్, పోలాండ్ స్టార్ ఇగా స్వైటెక్, 11వ సీడ్, చెక్ రిపబ్లిక్ ప్లేయర్ కరోలినా మచోవాకు చుక్కెదురైంది. ఈ టాప్ సీడ్ ఆటగాళ్లను ఓడించిన అమెరికా స్టార్ అమాండా అనిసిమోవా, జపాన్ దిగ్గజం నవోమి ఒసాకా సెమీఫైనల్‌కు దూసుకెళ్లారు. గురువారం తెల్లవారుజామున జరిగిన క్వార్టర్ ఫైనల్లో అమెరికా స్టార్, 8వ సీడ్ అమాండా అనిసిమోవా 6-4, 6-3 తేడా ఇగా స్వైటెక్‌ను ఓడించింది.గంటా 36 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అమెరికా ప్లేయర్ అమాండా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. తొలి సెట్‌లో ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. 4-4తో సమంగా ఉన్న సమయంలో అనిసిమోవా తన దూకుడు ఆటతో స్వైటెక్ సర్వీసును బ్రేక్ చేసి వరుస పాయింట్స్‌తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అదే జోరులో 6-4తో తొలి సెట్‌ను గెలుచుకుంది. రెండో సెట్ ఆరంభంలోనూ స్వైటెక్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. కానీ, అనిసిమోవా బలంగా పుంజుకుని వరుసగా బ్రేక్ పాయింట్స్ సాధించి 5-3తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ పరిస్థితుల్లో స్వైటెక్ సర్వీసులో ఆమె చేసిన డబుల్ ఫాల్ట్‌తో అనిసిమోవాకు మ్యాచ్ పాయింట్ లభించింది.జూ ాజూవని 2025: సబలెంకాకు కలిసొచ్చిన అదృష్టం !జూ ాజూవని 2025: సబలెంకాకు కలిసొచ్చిన అదృష్టం !ఈ మ్యాచ్‌లో అమాండా అనిసిమోవా ఒక ఏస్‌తో పాటు 23 విన్నర్స్ కొట్టింది. 12 అనవసర తప్పిదాలు చేసిన అమెరికా స్టార్.. 2 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 4 బ్రేక్ పాయింట్స్ సాధించింది. మరోవైపు 2 ఏస్‌లు, 13 విన్నర్స్ కొట్టిన ఇగా స్వైటెక్.. 18 అనవసర తప్పిదాలతో పాటు 3 డబుల్ ఫాల్ట్స్‌తో మూల్యం చెల్లించుకుంది. 5 బ్రేక్ పాయింట్ అవకాశాలు రాగా రెండింటిని మాత్రమే గెలుచుకుంది. ఇది కూడా ఆమె ఓటమిని శాసించింది.మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నవోమి ఒసాకా (జపాన్), 6-4, 7-6 (3) తేడాతో కరోలినా ముచోవా (చెక్ రిపబ్లిక్)ను ఓడించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 2 గంటల 4 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జపాన్ స్టార్ అసాధారణ ప్రదర్శన కనబర్చింది. తనదైన దూకుడు, పవర్‌ఫుల్ గేమ్‌తో ఒసాకా తొలి సెట్‌ను సునాయసంగా గెలుచుకుంది. ముచోవా ప్రతిఘటించినప్పటికీ ఒసాకా తన సర్వీస్ గేమ్‌లో పటిష్టంగా ఉండి తొలి సెట్‌ను కైవసం చేసుకుంది.

## పాల మీగడతో కాంతివంతమైన చర్మ సౌందర్యం.. ఇలా ట్రై చేయండి.



పాల మీగడ, లేదా మలై అని కూడా పిలుస్తారు, ఇది పాల నుండి తీసిన క్రీమీ తెల్లని పొర. ఇది చాలా రుచికరంగా ఉండటమే కాకుండా చర్మానికి అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. మన పూర్వీకులు తరతరాలుగా పాల మీగడను చర్మ సంరక్షణలో ఉపయోగించారు. ఇందులోని విటమిన్లు, కొవ్వులు మరియు లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేయడానికి సహాయపడతాయి. పాల మీగడ చర్మానికి ఎందుకు మంచిది? మృదువైన కాంతివంతమైన చర్మం: పాల మీగడలోని లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేసి, చనిపోయిన చర్మ కణాలను తొలగించి, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మీగడలోని కొవ్వులు చర్మాన్ని తేమగా ఉంచి, మృదువుగా చేస్తాయి. దీనిని తరచూ అప్లై చేయడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. “ఉదయాన్నే బీట్‌రూట్ జ్యూస్ తాగితే మీలో ఎలాంటి మార్పులు జరుగుతాయో తెలుసా?” యవ్వనంగా ఉంచుతుంది: పాల మీగడ చర్మాన్ని తేమగా ఉంచి, దానిని ఎండిపోకుండా కాపాడుతుంది. పాల మీగడలోని యాంటీ ఆక్సిడెంట్లు ముడతలు పడకుండా నిరోధిస్తాయి మరియు చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. మీగడలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు తామర, చుండ్రు వంటి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. పాల మీగడతో చర్మ సంరక్షణ చిట్కాలు క్లెన్సర్: ఒక చెంచా పాల మీగడను ఒక చెంచా శెనగపిండితో కలిపి మృదువుగా మసాజ్ చేసి, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఇది ముఖాన్ని మృదువుగా మరియు ప్రకాశవంతంగా చేస్తుంది. ఫేస్ ప్యాక్: పాల మీగడను బాదం పొడి లేదా కుంకుమపువ్వుతో కలిపి ఫేస్ ప్యాక్‌గా ఉపయోగించండి. ఇది చర్మాన్ని మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. “నెయ్యి కలిపిన టీ తాగండి… డాక్టర్ అవసరం రాదు” మాయిశ్చరైజర్: స్నానం చేసిన తర్వాత, తేమను నిలుపుకోవడానికి శరీరమంతటా పాల మీగడను అప్లై చేయండి. కళ్ళ చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా చేయడానికి పాల మీగడను ఉపయోగించండి. సన్‌బర్న్ వల్ల కలిగే మంటను తగ్గించడానికి పాల మీగడను అప్లై చేయండి. చర్మంపై ఏర్పడిన చిన్న చెక్కలను తొలగించడానికి పాల మీగడను ఉపయోగించవచ్చు కానీ పాల మీగడ అంటే అలర్జీ ఉన్నవారు దీనిని ఉపయోగించకూడదు. దీనిని ఉపయోగించే ముందు చిన్న ప్రాంతంలో పరీక్షించండి. పాల మీగడను ఎక్కువగా ఉపయోగించడం వల్ల చర్మం చికాకు పడవచ్చు. “ పాల మీగడ హెయిర్ మాస్క్: పాల మీగడను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. అంతే కాకుండా పాల స్నానం చర్మాన్ని మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. పాల మీగడ చర్మ సంరక్షణలో ఒక అద్భుతమైన సహజ ఉత్పత్తి. ఇది చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేయడమే కాకుండా, చాలా సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, ఏదైనా కొత్త ఉత్పత్తిని ఉపయోగించే ముందు, చిన్న ప్రాంతంలో పరీక్షించడం చాలా ముఖ్యం.

## నెయ్యి కలిపిన టీ తాగండి... డాక్టర్ అవసరం రాదు




ఉదయం నిద్ర లేవగానే అందరూ టీ తాగుతుంటారు. టీ గొంతులో పడందే వారికి ఆరోజు గడవదు. కొంతమంది రోజు మొత్తంమీద ఆరుసార్లు తాగేవారు కూడా ఉన్నారు. అయితే ఈ మధ్యకాలంలో చాలామంది బుల్లెట్ కాఫీ అంటూ తాగేస్తున్నారు. దాని ప్రత్యేకత ఏమిటంటే కాఫీలో నెయ్యి వేసుకొని కలుపుకొని తాగడం. అలాగే ఇష్ట్రవవ టీ అని తాగుతున్నారు. నెయ్యి వేసి కలిపిన టీ తాగుతున్నారు. దీనివల్ల మన ఆరోగ్యం ఎంతో అద్భుతంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెయ్యి టీ తాగడంవల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. సాధ్యమైనంత ఎక్కువగా నీరు తాగుతుండాలి మలబద్ధకంతో ఎంతోమంది బాధపడుతుంటారు. బాత్ రూమ్ కు వెళ్లి గంటల తరబడి కష్టపడుతుంటారు. పేగుల కదలికలు సరిగా లేనప్పుడు మలబద్దకం సమస్య కలుగుతుంది. దీనివల్ల కడుపు ఉబ్బరంగా ఉండటంతోపాటు కడుపులో నొప్పి వస్తుంది. దీన్ని తగ్గించాలంటే నెయ్యి టీ తాగాలి. పీసీవోడీ, సరిగా నిద్ర లేకపోవడం, రక్తపోటు, షుగరులాంటివాటితో బాధపడుతుండేవారికి మలబద్దకం సమస్య ఏర్పడుతుంది. దీన్ని తగ్గించాలంటే సాధ్యమైనంత ఎక్కువగా మంచినీరు తాగుతుండాలి. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడంతోపాటు ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ప్రతిరోజు వ్యాయామం చేయాలి వాత దోషాన్ని సమతుల్యంగా ఉంచడానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని, జీవనశైలిని సక్రమంగా నిర్వహించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం సమస్యల వల్ల తలనొప్పి, అపానవాయువు, తీవ్ర అసౌకర్యంలాంటివి కలుగుతాయి. నెయ్యిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్ గొప్ప మూలకంగా పనిచేస్తుంది. పేగులు బాగా పనిచేసేలా చూస్తుంది. పేగుల గోడలను మృదువుగా చేసి జీర్ణ లక్షణాలను కలిగివుంటుంది. అలాగే బ్లాక్ టీ కూడా శరీరంలో న్యూరోట్రాన్స్ మిటర్ రేటును పెంచుతుంది. ఇందులో ఉండే కెఫీన్ మనిషికి ఉద్దీపనలా పనిచేయడంతోపాటు చురుకుదనాన్ని కలిగిస్తుంది.

## ఆహారంలో ఈ ఒక్కటి చేర్చుకోండి షుగర్ లెవల్స్ నెయ్యిలా కరిగిపోతుంది.



కాకరకాయ, లేదా కరేలా అని కూడా పిలుస్తారు, ఇది చేదు రుచితో ప్రసిద్ధి చెందినప్పటికీ, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. దీనిని ఆయుర్వేద వైద్యంలో ఎప్పటినుండో ఉపయోగిస్తునక్నారు. దీనిలో ఉండే పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి చాలా మంచివి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు లివర్ శుభ్రతను పెంపొందిస్తాయి, కిడ్నీ రాళ్లు ఏర్పడకుండా నిరోధిస్తాయి. ఇది విష హరణ గుణాలతో కూడా పనిచేస్తుంది, శరీరంలో పేరుకున్న టాక్సిన్లను తొలగించడంలో సహాయపడుతుంది. కాకరకాయ కంటి ఆరోగ్యంకు మంచిది, కంటి సంబంధిత సమస్యల నుంచి రక్షణనిస్తుంది. షుగర్ నియంత్రణ: కాకరకాయలో పాలీపెప్టైడ్-పి అనే పదార్థం ఉంటుంది, ఇది ఇన్సులిన్‌లా పనిచేసి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరను తరచూ ఆహారంలో చేర్చుకోవడం వలన మధుమేహ రోగులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. “ చికెన్ లివర్ తింటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి! “ జీర్ణ వ్యవస్థకు మేలు: కాకరకాయలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, మలబద్ధకం నివారిస్తుంది , మొత్తం జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంతో సహాయపడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: విటమిన్ సి యొక్క గొప్ప మూలం కావడంతో, కాకరకాయ రోగనిరోధక శక్తిని బలపరచి, అనారోగ్యాల నుండి రక్షిస్తుంది. అంతే కాకుండా మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది, రాళ్లు ఏర్పడకుండా చేయడంలో సహాయపడుతుంది. చర్మం ఆరోగ్యానికి: కాకరకాయలో యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా చేసి, ముడతలు పడకుండా నిరోధిస్తాయి. ఎక్జిమా, పిమ్పుల్స్ వంటి చర్మ సమస్యల నివారణకు కూడా ఇది సహాయపడుతుంది. శరీరంలో పేరుకున్న టాక్సిన్లను తొలగించడంలో తోడ్పడుతుంది. “ఈ ఒక్క నూనె వాడితే చాలు ముఖంపై ముడతలు మాయం.. మృదువైన చర్మ సౌందర్యం మీ సొంతం!” బరువు తగ్గడం: ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల కాకరకాయ బరువు తగ్గడానికి సహాయపడుతుంది, శరీరంలో కొవ్వును కరిగిస్తుంది. దీనిలో విటమిన్ ఎ అధికంగా ఉండటం వల్ల కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యల నుంచి రక్షణనిస్తుంది. క్యాన్సర్ నిరోధక గుణాలు: కొన్ని అధ్యయనాలు కాకరకాయ కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించే గుణాలను కలిగి ఉందని సూచిస్తున్నాయి. కాకరకాయ ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంది. దీనిని తరచూ తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాబట్టి, ఈ చేదు పండును మీ ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది.

## ఈ ఆహారాలతో మీ జుట్టు రాలే సమస్యకు స్వస్తి!



మనం ఎంత అందంగా ఉన్నా జుట్టు లేకపోతే అంద విహీనంగా కనిపిస్తాము. జుట్టు ఆరోగ్యంగా అందంగా ఉంటే మనిషి యొక్క అందం మరింత ఇనుమడించబడుతుంది. అయితే ప్రస్తుతం వాతావరణ కాలుష్యం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, విపరీతమైన ఒత్తిడి కారణంగా జుట్టు తెగ రాలిపోతుంది. బలహీనంగా తయారవుతుంది. బలంగా ఉండాలంటే మనం ఏ ఆహారాలు తీసుకోవాలి? జుట్టు రాలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం. జుట్టు బలంగా ఉండాలంటే ఇవి తినండి జుట్టు బలంగా ఉండాలంటే శరీరానికి కెరోటిన్ అందటం చాలా ముఖ్యం. కెరోటిన్ అధికంగా లభించే ఆహారాలు మన డైట్ లో ఉండడం జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కోడి గుడ్లలో కెరోటిన్ ఎక్కువగా ఉంటాయి. కెరోటిన్ ఎక్కువగా ఉండే కోడిగుడ్లు తినడం జుట్టును దృఢంగా చేస్తుంది. గుడ్డులోని బయోటిన్ సైతం జుట్టు రాలడాన్ని తగ్గించి బలంగా ఉండేలా చేస్తుంది. “నెయ్యి కలిపిన టీ తాగండి… డాక్టర్ అవసరం రాదు” ఇవి తింటే జుట్టు బలంగా ఉంటుంది ఇక డ్రై ఫ్రూట్స్, నట్స్, మన జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, దీంతో జుట్టు రాలకుండా ఉంటుంది, బాదంపప్పు, వాల్నట్స్, గుమ్మడి గింజలు, పొద్దు తిరుగుడు గింజలు మీ డైట్ లో చేర్చుకుంటే వీటితో శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. ఫలితంగా జుట్టుకు కావలసిన పోషకాలు కూడా అంది జుట్టు ఆరోగ్యంగా తయారవుతుంది. చిలగడదుంపలు, ఆకు కూరలతో జుట్టు ధృడం జుట్టు బలంగా దృఢంగా ఉండాలంటే చిలకడ దుంపలు తినాలి. చిలకడదుంపల్లో ఉండే బీటా కెరటిన్ జుట్టును పెరిగేలా చేస్తుంది. పాలకూర, బ్రోకలీ వంటి ఆకుకూరల్లో కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలు ఉన్నాయి . ఇవి కూడా కెరోటిన్ ఉత్పత్తిని పెంచుతాయి. ఆహారంలో ఈ పండ్లు తింటే జుట్టు రాలదు మనం తినే ఆహారంలో పండ్లకు కూడా స్థానం ఇవ్వాలి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు తింటే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. క్యారెట్ లో బీటా కెరోటిన్ ఉంటుంది. క్యారెట్ ని కూడా మన ఆహారంలో భాగంగా చేసుకుంటే ఇది జుట్టు సంరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఫలితంగా జుట్టు రాలే సమస్య తగ్గి జుట్టు ఆరోగ్యంగా ఒత్తుగా పెరుగుతుంది. అంతేకాదు మన ఆహారంలో అరటి పండ్లను భాగంగా చేసుకుంటే జుట్టు రాలకుండా ఉంటుంది. అరటిపండులో ఉండే పోషకాలు జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

## దానిమ్మ గింజలు తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?

అనేది ఆరోగ్యకరమైన మరియు పోషక విలువలతో నిండిన పండు. దీని గింజలు ప్రతిరోజూ తినడం ద్వారా అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఈ గింజలు విటమిన్ సి, విటమిన్ కే, ఫైబర్, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు మరియు పలు ఖనిజాలు కలిగి ఉంటాయి. ప్రతిరోజూ దానిమ్మ గింజలను తీసుకోవడం వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు మరియు దుష్ప్రభావాలను వివరంగా చూద్దాం. 1. హృదయ ఆరోగ్యానికి మేలు దానిమ్మ గింజలు యాంటీ ఆక్సిడెంట్లు మరియు పొలిఫినాల్స్ అనే రసాయనాలతో నిండి ఉంటాయి. ఇవి హృదయానికి మంచిది, ఎందుకంటే ఇవి రక్తనాళాలను శుభ్రపరచి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. రక్తప్రసరణను మెరుగుపరచడంలో ఇవి సహాయపడతాయి, దాంతో గుండెపోటు, స్ట్రోక్ వంటి సమస్యలను తగ్గించవచ్చు. ఇవి రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి, రక్తపోటు నియంత్రణలో కూడా సహాయపడతాయి. “రేపటి నుండి 119 రోజులు ఈ రాశులవారు నక్కతోక తొక్కినట్టే!! “ 2. యాంటీ ఆక్సిడెంట్ల శక్తి దానిమ్మ గింజల్లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది శరీరంలోని తాకిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. తాకిడి కారణంగా శరీరంలో కణాలు దెబ్బతింటాయి, ఇది వృద్ధాప్యానికి, అనేక రకాల రోగాలకు దారితీస్తుంది. కానీ దానిమ్మ గింజల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇవన్నీ ఎదుర్కొనడంలో సహాయపడతాయి. రోజూ దానిమ్మ గింజలను తినడం వలన చర్మం కాంతివంతంగా, ఆరోగ్యంగా కనిపిస్తుంది. 3. జీర్ణవ్యవస్థకు మేలు దానిమ్మ గింజలు అధిక పీచు కలిగి ఉంటాయి, ఇది జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి చాలా అవసరం. ప్రతిరోజూ గింజలను తినడం ద్వారా అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. పీచు శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది, తద్వారా శరీరం శుభ్రంగా, తేలికగా ఉంటుంది.

## మజ్జిగలో పంచదార కలుపుకుని తాగుతున్నారా..?




మజ్జిగను తరచుగా వేసవి కాలంలో తాగుతారు, ఎందుకంటే ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది మరియు జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అయితే మజ్జిగలో ఎక్కువగా ఉప్పు కలుపుకుని తాగుతుంటారు. మరికొందరు మజ్జిగలో పంచదారను తీసుకుంటారు. అయితే మజ్జిగలో పంచదారను కలపడం ద్వారా లాభాలతో పాటు, నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే.. మజ్జిగ పంచదార కలిపి తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు మజ్జిగలో పంచదార కలపడం వల్ల శరీరానికి త్వరగా శక్తి లభిస్తుంది. ముఖ్యంగా వేసవి కాలంలో దాహం తీర్చడంతో పాటు శరీరాన్ని చల్లబరుస్తుంది. మజ్జిగలో ఉండే లాక్టిక్ యాసిడ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పంచదార రుచిని పెంచడమే కాకుండా, జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. మజ్జిగలోని ప్రోబయోటిక్స్ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. మజ్జిగలో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలు బలపడతాయి. వేసవిలో ఎక్కువగా చెమట పట్టడం వల్ల శరీరంలోని ద్రవాలు తగ్గుతాయి. మజ్జిగ తాగడం వల్ల ఈ ద్రవాల సమతుల్యతను కాపాడుకోవచ్చు. “ఏంటీ పాలు తాగడం వల్ల ఇన్ని నష్టాలున్నాయా..?” మజ్జిగలో పంచదారను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు పంచదారలో కేలరీలు అధికంగా ఉంటాయి. అందువల్ల మజ్జిగలో పంచదారను ఎక్కువగా కలిపి తాగడం వల్ల శరీరంలో కేలరీలు పెరిగి బరువు పెరుగుదలకు దారితీస్తుంది. పంచదార రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ప్రమాదకరం. పంచదార బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడుతుంది. ఇది దంతాలకు హాని కలిగించి, చిగుళ్ళ వ్యాధులకు కారణమవుతుంది. అధికంగా పంచదార తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పంచదార అధికంగా తీసుకోవడం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, కొలెస్ట్రాల్ పెరగడం, కొన్ని రకాల క్యాన్సర్‌లు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం కూడా ఉంది. సూచనలు పంచదారకు బదులుగా తేనె లేదా పటిక బెల్లం కలిపి తాగవచ్చు. మజ్జిగలో పుదీనా ఆకులు, నిమ్మరసం కలిపి తాగితే రుచిగా ఉంటుంది. రోజుకు ఒక గ్లాసు మజ్జిగ తాగడం సరిపోతుంది. ఏదైనా ఆహారాన్ని ఆరోగ్యకరమైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యం. ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నట్లయితే, వైద్యుని సలహా తీసుకోవడం మంచిది. మజ్జిగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పానీయం అయినప్పటికీ, అందులో పంచదారను అధికంగా చేర్చడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

## తమలపాకును తక్కువగా అంచనావేయొద్దు.. దీని ప్రయోజనాలు తెలిస్తే తీసుకోకుండా ఉండలేరు.

తమలపాకు అనేది ఆహారంలో మాత్రమే కాకుండా ఆయుర్వేదంలో కూడా విస్తృతంగా ఉపయోగించబడే ఒక ఔషధ సాంకేతిక మూలకంగా మారింది. దీనిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. 1. జీర్ణ శక్తిని మెరుగుపరచడం: తమలపాకు జీర్ణాశయానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే పదార్థాలు ఎసిడిటి తగ్గిస్తుంది. జీర్ణకోశంలోని ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచి, ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. ఆహార జీర్ణం జరిగే విధానాన్ని మెరుగుపరుస్తాయి. కడుపు మంట, గ్యాస్ సమస్యలను నివారించడంలో ఇది సహాయపడుతుంది. “ఉల్లిపాయలు ఎక్కువగా తింటే.. మీ శరీరంలో కలిగే మార్పులు ఇవే!” 2.నోటి ఆరోగ్యం : తమలపాకును నమలడం ద్వారా నోటి శుభ్రత మెరుగవుతుంది. ఇది నోటి లోపలి బ్యాక్టీరియాలను నిర్మూలించడంతో పాటు, చెడు శ్వాసను తగ్గిస్తుంది. దంతాలను బలపరుస్తాయి. అందుకే దాన్ని అనేక పాన్ మసాలాల్లో ఉపయోగిస్తారు. 3. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు: తమలపాకులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి, ఇవి వాపు, నొప్పి తగ్గించడంలో సహాయపడతాయి. చిన్న చిన్న గాయాలు, కోరికలకు తమలపాకును ఉపయోగించడం ద్వారా నొప్పి తగ్గుతుంది. శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తాయి. 4. యాంటీ బాక్టీరియల్ లక్షణాలు: ఈ ఆకులో ఉండే సహజ యాంటీ బాక్టీరియల్ గుణాలు చర్మ సమస్యలు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వంటి వాటిని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కలిగిస్తుంది. తమలపాకు రక్తప్రసరణను మెరుగుపరచి రక్తపోటును నియంత్రిస్తుంది. “కేక్స్‌తో క్యాన్సర్ ముప్పు.. తినే ముందు ఈ విషయాలు తెలుసుకోండి.” 5. గర్భిణీ స్త్రీలకు ఉపయోగాలు : పూర్వం నుండి గర్భిణీ స్త్రీలకు తమలపాకు సారం లేదా కషాయాన్ని వాడించేవారు. ఇది జీర్ణక్రియకు మేలు చేసి, పిండం ఎదుగుదలకు సహకరిస్తుంది. 6. శ్వాసకోశ ఆరోగ్యం: తమలపాకులు శ్వాసకోశ వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. ఇవి దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గిస్తాయి. 7 మలబద్ధకం నివారణ: తమలపాకులు మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మలం మృదువుగా చేసి, సులభంగా బయటకు వచ్చేలా చేస్తాయి.






# గొర్రె పిల్లతో శ్రీలీల ముచ్చట్లు..



యంగ్ అండ్ క్రేజీ హీరోయిన్ శ్రీలీల గురించి అందరికీ తెలిసిందే. పెళ్లి సందఊ మూవీతో టాలీవుడ్ కు వచ్చిన ఆ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం సమపాళ్లలో ఉన్న బ్యూటీ.. డ్యాన్స్ తో అదరగొట్టేస్తుంది. ప్రతి స్టెప్ ను ఫుల్ గ్రేస్ తో వేసి ఓ ఊపు ఊపేస్తోందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. తెలుగు ఆడియన్స్ లో బిగ్ ఫ్యాన్ బేస్ ఆమె సొంతం. ఓవైపు సినిమాలతో బిజీగా ఉన్న శ్రీలీల.. సోషల్ మీడియాలోనూ యమా యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ ను పోస్ట్ చేసే అమ్మడు.. అందరినీ ఫిదా చేస్తుందని చెప్పాలి. తనదైన గ్లామర్ తో ఆకట్టుకునే బ్యూటీ.. తన సోషల్ మీడియా వాల్ వైపు అందరినీ తిప్పుకుంటుంది. తాజాగా క్యూట్ వీడియో షేర్ చేయగా.. అది నెట్టింట ఫుల్ వైరల్ గా మారింది. ంశ్రీబనీ ఖీవజీట - సంచలన ఫ్రాంచైజీలో అంతమంది డాన్లా? తన అప్ కమింగ్ మూవీ మాస్ జాతర సెట్స్ లో ఓ గొర్రె పిల్లతో ముచ్చట్లు పెట్టిన శ్రీలీల.. ఐకానిక్ సినిమా సీన్ ను రీక్రియేట్ చేసింది. మేకతో ఫన్నీ ఇంటరాక్షన్ చేస్తూ.. ఏప్రిల్ తర్వాత ఏమి వస్తుంది? అని అడిగింది. వెంటనే మేక మే.. అంటూ ఇచ్చిన సమాధానం నవ్వు తెప్పించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. కాగా, ఆ సీన్ సూపర్ హిట్ మూవీ ఆ ఒక్కటి అడక్కులో సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ చేసిన ఐకానిక్ సన్నివేశాన్ని గుర్తుతెస్తోంది. అదే సమయంలో మాస్ జాతర సినిమా నుంచి త్వరలో అప్డేట్ ఇస్తానని కూడా శ్రీలీల తెలిపింది. సూపర్ హిట్ మూవీ ధమాకా తర్వాత మరోసారి ఆ మూవీకి గాను రవితేజ స్క్రీన్ ను షేర్ చేసుకుంటోంది అయితే మాస్ మహారాజా, శ్రీలీల కాంబోలో వస్తున్న ఆ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఆ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను ఇప్పుడు మేకర్స్ శరవేగంగా జరుపుతున్నారు. ఆగస్టులో వినాయక చవితి సందర్భంగా రిలీజ్ కావాల్సిన ఆ సినిమాను వర్క్స్ పెండింగ్ లో ఉండడం వల్ల పోస్ట్ పోన్ చేశారు. మాస్ మసాలా ఎంటర్టైనర్ గా సిద్ధమవుతున్న మాస్ జాతర మూవీని అక్టోబర్ 31వ తేదీన విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకున్న చిత్రం.. ఎలాంటి హిట్ అవుతుందో అంతా వేచి చూడాలి.



# ఎట్టకేలకు కీర్తి ఓకే చేసిందిగా!

ా టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ కెరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకున్నారు. పెళ్లి తర్వాత కూడా ఇండస్ట్రీకి దూరమవకుండా ఇండస్ట్రీలోనే ఉన్నారు. కానీ గత కొద్ది కాలంగా కీర్తికి సరైన సక్సెస్ దక్కింది లేదు. రీసెంట్ గా కీర్తి నుంచి వచ్చిన సినిమాలేవీ ఆమెకు సక్సెస్ ను అందించలేదు. 2023 నుంచి కీర్తి సక్సెస్ కోసం పాకులాడుతూనే ఉన్నారు. గ్యాప్ తీసుకుందా? వచ్చిందా? పెళ్లి తర్వాత చిన్న బ్రేక్ తీసుకుని మళ్లీ కెరీర్ పై ఫోకస్ చేసి సినిమాల్లో నటించడానికి రెడీ అవుతున్నారు కీర్తి సురేష్. పెళ్లయ్యాక కీర్తి ఏ భాషలోనూ సినిమా చేసింది లేదు. మరి ఈ బ్రేక్ ను కీర్తి కావాలని తీసుకున్నారా లేక సరైన కథలు దొరక్క అలా గ్యాప్ వచ్చిందా అనేది తెలియదు కానీ కీర్తి సినిమాల కోసం మేకప్ వేసుకుని చాలా రోజులవుతుంది. అయితే ఇకపై ఆ గ్యాప్ ను పూరించాలనే ఆలోచనతో కీర్తి వరుస సినిమాలు చేయాలని డిసైడైనట్టు తెలుస్తోంది. కోలీవుడ్ సినిమాకు కీర్తి గ్రీన్ సిగ్నల్ అందులో భాగంగానే కీర్తి రీసెంట్ గా ఓ తమిళ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంచలన డైరెక్టర్, యాక్టర్ మిస్కిన్ తో కలిసి కీర్తి సురేష్ ఓ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు. అయితే ఈ సినిమాకు మిస్కిన్ కథ అందించడంతో పాటూ కీర్తితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోబోతున్నట్టు తెలుస్తోంది. డిటెక్టివ్, పిశాచి లాంటి హిట్ సినిమాలకు డైరెక్టర్ గా వ్యవహరించిన మిస్కిన్ రీసెంట్ గా డ్రాగన్ సినిమాలో ప్రొఫెసర్ గా నటించి మెప్పించారు. ఎదురుచూస్తున్న టైమ్ వచ్చేసింది కీర్తి సురేష్, మిస్కిన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా కోర్టు




రూమ్ డ్రామాగా తెరకెక్కనుండగా, ఈ సినిమాకు ప్రవీణ్ విజయ్ దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది. ప్రొడక్షన్9 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను డ్రమ్‌స్టిక్ ప్రొడక్షన్, జీ స్టూడియస్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, త్వరలోనే సినిమా షూటింగ్ కూడా మొదలుకానున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా కీర్తి సురేష్ అనౌన్స్ చేస్తూ తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న టైమొచ్చిందంటూ రాసుకొచ్చారు. మొత్తానికి కీర్తి పెళ్లి తర్వాత వచ్చిన గ్యాప్ ను ఇన్నాళ్లకు బ్రేక్ చేశారన్నమాట.

# చీరకట్టులో నడుము అందాలతో గిలిగింతలు పెడుతున్న దివి!



సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత హీరోయిన్స్ చాలామంది తమ గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే భిన్న విభిన్నమైన గెటప్లలో అందాలు ఆరబోస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ దివి వాద్య కూడా తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. అందులో స్వర్గీయ నందమూరి తారక రామారావు బయోపిక్ ఆధారంగా వచ్చిన 'తారకరామం' అనే పుస్తకాన్ని చదువుతూ.. మరొకవైపు తన అందాలతో యువతను కట్టిపడేసింది. ఈమె షేర్ చేసిన ఫోటోల విషయానికి వస్తే.. స్కై బ్లూ కలర్ చీర కట్టుకున్న ఈమె.. అందులో తన నడుము అందాలను హైలెట్ చేసింది. ముఖ్యంగా బాల్కనీలో నిల్చొని వెనుక నుండి అందాలు చూపిస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది. బాల్కనీ నుండి బయట ప్రపంచాన్ని చూస్తూ చల్లని వాతావరణంలో వెచ్చని ఫోజులతో అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేసింది ఈ ముద్దుగుమ్మ. పైగా "మౌనమేలనోయి?" అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. తాజాగా దివి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. లవ్ సింబల్స్ తో పాటు హాట్ ఎమోజీలను కూడా షేర్ చేస్తున్నారు. అంతేకాదు "నీకోసం ఇక్కడ వెయిటింగ్" అని ఒక అభిమాని కామెంట్ చేస్తే.. ఇంకొక అభిమాని "బాపు బొమ్మ" అంటూ కామెంట్ చేశారు. మొత్తానికి అయితే ఈమె షేర్ చేసిన కొద్దిసేపటికే వేలల్లో వ్యూస్, కామెంట్స్, లైక్స్ రావడం గమనార్హం. ఇక దివి కెరియర్ విషయానికి వస్తే.. బుల్లితెర ప్రేక్షకులలో తనకంటూ ఒక గుర్తింపును సొంతం చేసుకుంది. తెలుగు పాపులర్ రియాల్టీ షో అయిన బిగ్ బాస్ తెలుగు ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు పరిచయమైన ఈమె.. ఈ షోతో మంచి ఇమేజ్ అందుకుంది. మరొకవైపు 2019లో సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'మహర్షి' లో చిన్న పాత్ర పోషించి వెండితెరకు పరిచయమైంది. ఆ చిత్రంతోనే సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టగా..అక్కడ ఈమెకు మంచి మార్కులే పడ్డాయి. అల్లు అర్జున్ 'పుష్ప 2' సినిమాలో కూడా విలేకరిగా నటించి అందరినీ ఆశ్చర్యపరిచింది.. అలా అప్పటినుంచి సినిమాలు, టీవీ రంగంలో యాక్టివ్ గా కనిపించే ఈమె అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. అంతేకాదు మొన్నా మధ్య ఒక ఇంటర్వ్యూలో పాల్గొని తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో కూడా చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ.. "నన్ను గారాబంగా చూసుకునేవారు నా భర్తగా రావాలి. నాతో ఫ్రెండ్లీగా.. ఎప్పుడూ నన్ను చిన్న పిల్లల చూసుకునే వారంటే నాకు చాలా ఇష్టం. ముఖ్యంగా నన్ను ఒల్లో కూర్చోబెట్టుకొని లాలించేవారు కావాలి. అలాంటి క్వాలిటీస్ ఉన్న వ్యక్తి నాకు భర్తగా రావాలి" అంటూ ఆమె చెప్పుకొచ్చింది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**